

## ఏసీబీ వలలో డిండి పంచాయతీ అధికారి

రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు



2లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 12, మే 2023 16 పేజీలు





# మహిళలకు అందని ప్రభుత్వ కానుక

**మళ్ళీ ఆగిన లింకేజీ రుణాల వడ్డీ నిధులు**

**జిల్లాలో పేరుకుపోయిన రూ.45.54 కోట్లు**

గుండాల ప్రభాతవార్త: మహిళా సంఘాలు తీసుకున్న బ్యాంకు లింకేజీ రుణాల వడ్డీని ప్రభుత్వం విడుదల చేస్తున్నట్లు చేసిన ప్రకటన అమలుకు మరికొంత కాలం పట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సెర్ప్, మెప్మా మహిళలకు రూ.46.54 కోట్ల వడ్డీని విడుదల చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇందులో సెర్ప్‌కు రూ.42.52కోట్లు, మెప్మాకు రూ.4.02కోట్లు ఉన్నాయి. కాగా ప్రభుత్వం 2018-2019, 2019-20 సంవత్సరానికి జిల్లాలోని





2లో..



# ఆయిల్ ఫామ్ లక్ష్యం సాధించాలి

**జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి**

కేతేపల్లి మే11, ప్రభాతవార్త : జిల్లాకు కేటాయించిన ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలోని ఆయిల్‌ఫామ్ నర్సరీని సందర్శించారు. 2023 24 సంవత్సరమునకు గాను రైతులకు అందించుటకు సిద్దంగా ఉన్న ఆయిల్‌పామ్ మొక్కల వివరాలను పతంజలి కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. 2023 24 సంవత్సరంనకు జిల్లాకు కేటాయించిన 14,500 ఎకరముల ఆయిల్ పామ్ సాగు లక్ష్యం సాధించాలని, డ్రిప్ పరికరములను సరైన సమయంలో రైతులకు అందించాలని ఉద్యానశాఖ, పతంజలి కంపెనీ అధికారులను ఆయన ఆదేశించారు. ఆయిల్‌పామ్ సాగుకు సంబంధించిన టిఎస్‌ఓపి (తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫామ్) మిషన్ యప్ ఆన్‌లైన్

2లో..



# ప్రజా రక్షణే ధ్యేయం

**ఎస్పీ కె. అపూర్వరావు**

**తిప్పర్తి, కేతేపల్లి, నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లను తనిఖీ**

తిప్పర్తి, మే 11, ప్రభాతవార్త: నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని తిప్పర్తి, కేతేపల్లి, నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లను జిల్లా ఎస్పి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పని తీరు గురించి తెలుసుకొని రికార్డులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలపైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేసన్ గాని జిల్లా ఎస్పి కార్యాలయంని సంప్రదించవచ్చని అన్నారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ రేటును మరింత తగ్గించేందుకు కృషి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలన్నారు. హైవే వెంట నిత్యం తనిఖీ నిర్వహించాలని, దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి గట్టి పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు.

2లో...




# మండల స్థాయిలో.. సీఎం కప్

**కొనసాగుతున్న మండల కమిటీల సమావేశాలు**

**క్రీడాకారుల ఎంపికకు కసరత్తు**

**ఐదు రకాల క్రీడల నిర్వహణ**

నడిగూడెం, ప్రభాతవార్త ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రాధాన్యత ఇస్తుంది. ఇప్పటికే గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. పాఠశాలల్లో సైతం క్రీడల నిర్వహణకై ప్రత్యేక టైం టేబుల్ నిర్వహించి విద్యార్థి దశ నుండే క్రీడల్లో నైపుణ్యాలు సాధించేలా మండల స్థాయి నుండి పలు రకాల క్రీడలను నిర్వహిస్తుంది. మండల, జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయిల్లో క్రీడా పోటీలను నిర్వహిస్తూ ఒక వైపు విద్యార్థులను మరో వైపు యువతీ యువకుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీస్తుంది. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేయడంతో



2లో..

## మహిళలకు అందని సర్కారు కానుక

**(మొదటి పేజీ తరువాయి..)**

12,779 సంఘాలకు సుమారుగా రూ.46.54 కోట్లు విడుదల చెయ్యాల్సి ఉంది. సుమారుగా 2 నెలలు గడిచిపోతున్న ఈ వడ్డీ రాయితీ నిధులు జమకు నోచుకోలేదు. ఇది చాలా ఉంటే 2021-22, 2022-23కు సంబంధించిన వడ్డీ బకాయిలు అందడానికి మరికొంత సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బ్యాంకులో తీసుకున్నరుణం వాయిదాల ప్రకారం సక్రమంగా చెల్లించిన సంఘాలకు ప్రభుత్వం వడ్డీరాయితీని ఇస్తోంది. అయితే 2019 తర్వాత ఇప్పటివరకు మళ్లీ వడ్డీ రాయితీని సంఘాల ఖాతాల్లో ప్రభుత్వం జమచేయలేదు. గడిచిన మూడు సంవత్సరాలుగా స్వయం సహాయక సంఘాల మహిళలు వడ్డీకోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం గతంలో విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ కార్యరూపం దాల్చ లేదు. అయితే దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వడ్డీ పంపిణీ చేస్తామని ప్రభుత్వం ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వం జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు రూ.46.54 కోట్లు వడ్డీని విడుదల చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఉమ్మడి జిలాలన వ్యాప్తంగా సుమారుగా 49143 సమ భావన సంగాలకు 158 కోట్ల వడ్డీ రైతు నిధులు అందాల్సి ఉన్నట్లు తెలుస్తుంది. కాగా 2021 - 22, 2022-23 సంవత్సరానికి వడ్డీ ఇంకా ప్రభుత్వం వద్ద బకాయి ఉంది. బ్యాంకు లింకేజీ వడ్డీని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సంఘాల ఖాతాలో జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటన చేసిన నేటికి సదరు వడ్డీ రైతు నిధులు జమకు నోచుకోకపోవడంతో మహిళా సంఘాల సభ్యులు బ్యాంకులు చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. సకాలంలో వాయిదాలు చెల్లించిన తమకు వడ్డీ బకాయిలను పూర్తిగా ఇవ్వాలని, మహిళ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పాతరుణానికి సంబంధించిన వడ్డీతోపాటు ప్రస్తుతం తీసుకున్న రుణానికి సంబంధించిన వడ్డీ బకాయిలు రావాల్సి ఉందని, మహిళా సంఘాల ప్రతినిధులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నాలుగేళ్లలో నిలిచిపోయిన వడ్డీ రైతు నిధులను సకాలంలో మహిళా సంఘాల ఖాతాలో జమ చేసి వారికి ఏ మేరకు చేయూతనందిస్తారో వేచి చూడాల్సిందే.

## మండల స్థాయిలో సీఎం కప్

**(మొదటి పేజీ తరువాయి..)**

పాటు సన్మానాలు, సత్కారాలతో ప్రోత్సహిస్తుంది. వివిధ క్రీడల్లో రాణించిన రాష్ట్ర స్థాయి క్రీడాకారులను ప్రభుత్వ ం ప్రోత్సహిస్తున్న సంగతి వారికి పలు సౌకర్యాలు కల్పిస్తున్న విషయం తెలిసిందే. మానవుడి జీవితంలో క్రీడలు కూడా ఒక భాగం.ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండేందుకు శారీరక ధారుఢ్యాన్ని, ఐకమత్యాన్ని, స్నేహభావాన్ని పెంపొందించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయి. గ్రామాల్లో సైతం నైపుణ్యం, ప్రతిభ గల క్రీడాకారులు ఉన్నారు. వారిని ప్రోత్సహిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగగలరు.

సరైన ప్రోత్సాహం లేక క్రీడల్లో వెనుకబడి పోతున్నారు. భుజం తట్టి ప్రోత్సహిస్తే వారి ఎదుగుదలను, నైపుణ్యాల ప్రదర్శనను ఎవరూ ఆపలేరు. వారికి ఎవ్వరూ సాటిరారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు యువజన, క్రీడల శాఖ ముఖ్యమంత్రి కప్ - 2023 నిర్వహణకు సమాయాత్తం అయింది. మండల కమిటీల ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఈ నెల 15 నుండి 17 వరకు క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. అథ్లెటిక్స్ 100 మీటర్లు, 400 మీటర్లు పురుషులు, మహిళలు, ఫుట్‌బాల్ పురుషులు, కబడ్డీ పురుషులు, మహిళలు, ఖో-ఖో పురుషులు, మహిళలు, వాలీబాల్ పురుషులు, మహిళలకు పోటీలు ముందుగా మండల స్థాయిలో నిర్వహించనున్నారు. వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ స్పోర్ట్స్ హైదరాబాద్ ఆదేశాల మేరకు పైన పేర్కొన్న క్రీడలను నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు మండల కమిటీల సభ్యులు, ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో సమావేశాలు రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ ఆదేశాల మేరకు మండల కమిటీ సమావేశాలు నిర్వహిస్తూ సీఎం కప్ విజయవంతానికి మండల స్థాయిలో అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. మండల కమిటీల్లో ఎంపిపి చైర్మన్‌గా, జడ్పీటీసీ, ఎంపీడీవో, తహసీల్దార్, ఎంఈవో, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు, ఎస్ఐ, మున్సిపల్ కమీషనర్స్, వ్యాయామ ఉపాధ్యాయులు సభ్యులుగా ఉంటారు. కప్ నిర్వహణ బాధ్యత మండల కమిటీలదేనని కలెక్టర్ ఆదేశించారు. 15-36 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువతీ యువకులు క్రీడల్లో పాల్గొనేందుకు అర్హులు. మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన వారిని జిల్లా స్థాయికి, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం వచ్చిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారు. మండల స్థాయిలో ఈ నెల 15 నుండి 17 వరకు నిర్వహించే వివిధ ఈవెంట్స్‌లలో ప్రథమ బహుమతి గెలుచుకున్న పురుషులు, మహిళల విజేతలను జిల్లా స్థాయికి పంపాల్సి ఉంటుంది. అంతే కాకుండా వారి వివరాలను అనెక్సర్-1లో పేర్కొన్న విధంగా జిల్లా యువజన, క్రీడల కార్యాలయానికి ఈ మెయిల్ ఈ నెల 18వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు పంపాలి. జిల్లాలోని 23 మండలాల్లోని వివిధ గ్రామాల్లో అధికారులు సీఎం కప్ నిర్వహణ విషయమై ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో క్రీడాకారులను గుర్తించి మండల స్థాయిలో పాల్గొనేందుకు చైతన్యపరుస్తున్నారు. సీఎం కప్ ప్రారంభించే రోజు అధికారులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విజేతలకు మెరిట్ సర్టిఫికెట్స్ అందజేస్తారు. గ్రామాల్లో క్రీడాకారుల ఎంపికకు కసరత్తు కొనసాగుతుంది. మండల కమిటీ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడల్లో నైపుణ్యాలు కలిగిన క్రీడాకారులను గుర్తించి జాబితాలను సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 22 నుండి 24 వరకు జిల్లా స్థాయిలో 28 నుండి 31 వరకు రాష్ట్ర స్థాయిలో క్రీడలు నిర్వహిస్తారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే క్రీడలను సంబంధిత శాఖ అధికారులు నిర్ణయించారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రీడల నిర్వహణకు ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసింది. విజేతలకు కూడా నగదు బహుమతులను అందజేయనున్నారు. క్రీడల్లో పాల్గొనే ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 14లోపు వివరాలను నమోదు చేసుకోవాలని సంబంధిత శాఖ అధికారులు అంటున్నారు. సీఎం కప్ విజయవంతానికి ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు సహకరించాలని మండల కమిటీల సభ్యులు కోరుతున్నారు.

## గిరకతాటిచెట్టు ఎక్కి కల్లుతీసిన మంత్రి ఎర్రబెల్లి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామంలో గత మూడుసంవత్సరాల క్రితం తాను పంపిణీచేసిన గిరకతాడుకి కల్లు పారుతుండడంతో గమనించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం గిరక తాటిచెట్టు ఎక్కి కల్లుతీసి ఆ కల్లును తాగారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులను ప్రోత్సహిస్తూ అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. గీత కార్మికులు ఉపాధికోసం గిరకతాటి చెట్లను పంపిణీ చేయడంతో ఇప్పుడు గిరకతాడిచెట్టు ద్వారా వచ్చే కల్లుతో వారు ఉపాధి పొందడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో ప్రారంభించిన నీరాకేఫ్ మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.



## ఎంసీహెచ్ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్

**జనగామ రూరల్, మే11 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్‌లోగల ఎంసీహెచ్ ఆస్పత్రిని గురువారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని, ఆస్పత్రికి వచ్చిన ప్రతీ గర్భిణీ స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ఓపీ రిజిస్ట్రేషన్ అయిన తరువాత కౌన్సిలింగ్ నిర్వహించి పరీక్షలు ఆస్పత్రిలోనే జరగాలని, స్కానింగ్‌లు కూడా ఆస్పత్రిలోనే జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా వచ్చినటువంటి డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ సుగుణాకర్‌రాజు, ప్రోగ్రాం ఆఫీసర్ ఎంసీహెచ్ డా. రవీందర్, ఎంసీహెచ్ డాక్టర్లు, గైనకాలజిస్టులు పాల్గొన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీని పనితీరును ఇంజనీర్లతో కలిసి సమీక్షించారు.



## ఏసీబీ వలలో
## డిండి పంచాయతీ అధికారి

### రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు

**డిండి, మే 11 ప్రభాతవార్త**

అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) చేసిన దాడుల్లో డిండి పంచాయతీ అధికారి, ఇన్‌చార్జి ఎంపిఓ గంజి శ్రావణ్‌కుమార్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలోని ఎంపిఓ గదిలో బాధితుడి నుంచి రూ.పదివేల లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని భైరోజికంకరయ్య వృత్తిరీత్యా కార్పెంటర్ తండ్రి పేరు తిరుపతయ్య పేరిట నిర్మించిన ఇంటితోపాటు ప్రక్కనే ఖాళీ స్థలం ఉండడంతో అట్టి స్థలాన్ని కబ్జాదారులు ఆక్రమణకు గురి చేయడంతో సదరు బాధితుడు జీపీ రికార్డ్స్‌లో 1975-80వ సంవత్సరంలో మా తండ్రిగారు తిరుపతయ్య పేరిట ఉన్న రికార్డు కావాలని అడగగా ఫిబ్రవరి నెలలో ఒకటిన పంచాయతీ కార్యదర్శికి అర్జీ పెట్టుకోగా ఫిబ్రవరి 4న రూ.పదివేలు డిమాండ్ చేసినట్లు బాధితుడు తెలిపారు.తిరిగి అదే నెల ఫిబ్రవరి 24న రూ.5వేలను పంచాయతీ కార్యదర్శికి చెల్లించినట్లు కూడా తెలిపారు.అదేనెలలో ఫిబ్రవరి 27వ తారీఖున ఏసీబీ అధికారులకు కంప్లైంట్ బాధితుడు అందజేసినట్లు తెలిపారు. గురువారం రోజున ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ గది నందు మధ్యాహ్నం 1:20 నిమిషాల వ్యవధిలో బాధితునిచే రూ.10వేల లంచం తీసుకుంటుండగా పట్టుబడినట్లు డీఎస్పీ ఏసీబీ మహబూబ్‌నగర్ ఎఫ్‌ఎసి నల్గొండ బి.శ్రీకృష్ణగౌడ్ తెలిపారు. వారితో పాటుగా బి వెంకట్రావు, రామారావు, లింగస్వామి, సయ్యద్,ఖాదర్, జిలాని నలుగురు ఇన్స్పెక్టర్లతో పాటు 7 మంది సిబ్బంది ఉన్నట్లు వారు తెలిపారు.అదే సమయంలో దేవరకొండలో పంచాయతీ కార్యదర్శి నివాసం యందు ఇద్దరు ఏసీబీ ఇన్స్పెక్టర్లతో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

## ఆయిల్ ఫామ్ లక్ష్యం సాధించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

పద్దతిని ఉద్యాన అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మూడు ఆయిల్‌పామ్ నర్సరీల ద్వారా 8.20లక్షలు మొక్కలను రైతులకు సరఫరా చేయుటకు ఏర్పాట్లు జరుగుచున్నట్లు ఉద్యానశాఖ అధికారిణి వివరించారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి గల రైతులు తమ సంబంధిత మండల ఉద్యాన అధికారి/ఆయిల్‌పామ్ కంపెనీ ప్రతినిధికి సంప్రదించగలరని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమల శాఖ అధికారి జి. సంగీతలక్ష్మి, ఉద్యానశాఖ అధికారులు రావుల విద్యాసాగర్,రిషిత, పతంజలి, ఫుడ్స్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా రక్షణే ధ్యేయం

**(మొదటి పేజీ తరువాయి..)**

సొసైటీ ఫర్ పబ్లిక్ సేఫ్టీలో భాగంగా ప్రతి గ్రామాలలో ప్రధాన కూడలిలో , కాలనీలో సిసి కెమెరాల ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపార సముదాయాల నిర్వాహకులు అవగాహన కల్పించాలని, ఆన్‌లైన్ సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రమాదాల నివారణ కొరకు ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల ఓవర్ స్పీడ్, పరిమితికి మించి ప్రయాణించే వాహనాల పైన స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తూ ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతా, ట్రాఫిక్ రూల్స్‌పైన అవగాహన కల్పించాలని అన్నారు. సాంఘీక కార్యకలాపాల పైనా అవగాహన కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన పిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించి బాధితులకు తగు న్యాయం జరిగేలా సిబ్బంది పనిచేయాలని, సామాన్యుడు పోలీస్ స్టేషన్‌కి వస్తే న్యాయం జరుగుతుంది అనే నమ్మకం భరోసా కల్పించాలని అన్నారు. ఈకార్యక్రమంలో యస్.పి నల్లగొండ డిఎస్‌పి నరసింహారెడ్డి, శాలిగౌరారం సిఐ రాఘవరావు, తిప్పర్తి ఎస్ఐ ప్రవీణ్, కేతేపల్లి యస్ఐ అనిల్‌రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## ములుగు డీఎస్పీకి ఆంత్రిక్ సురక్ష సేవా పథకం

### హోం మంత్రి చేతుల మీదుగా అందజేత

### అభినందించిన ములుగు ఎస్పీ, ఓఎస్‌డి

**ములుగు, మే 11, ప్రభాతవార్త :**

ములుగు డీఎస్పీ రవీందర్ తో పాటు వెంకటాపురం సిఐ శివ ప్రసాద్, సిసిఎస్ సిఐ రవీందర్ లకు ఆంత్రిక్ సురక్ష సేవా పథకం వరించింది. ఈ మేరకు హైదరాబాద్‌లో హోం మ ంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకం మావోయిస్టు ప్రభావ్యం ఉన్న ప్రాంతాల్లో సమర్ధవంతంగా పనిచేసిన పోలీసు ఆఫీసర్లకు ప్రతి రెండేళ్లకు ఒకసారి అందజేశారు. 2019 సంవత్సరానికి గాను ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్, సిఐ వెంకటాపురం శివ ప్రసాద్, సిసిఎస్ సిఐ రవీందర్‌లను ఈ అవార్డుకు ఎంపిక చేసి అందజేశారు. అవార్డు అందుకున్న డీఎస్పీని, సిఐలను ములుగు ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్‌డి అశోక్ కుమార్‌లు అభినందించారు.

# రాకపోకలకు ఇబ్బందిగా మారిన గుంతలు

## పట్టించుకోని అధికారులు

నడిగూడెం, మే 11 (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన నడిగూడెం గ్రామపంచాయితీ వద్ద ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అది కారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం ఈ రహదారి గుండా వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. వర్షం కురిసి నప్పుడల్లా గుంతల్లో నీరు చేరి రాకపోకలకు మరింత ఇబ్బంది కలుగుతుంది. గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో వాహనాల రాకపోకలతో



మరింత పెద్దగా తయారవుతున్నాయి. ద్విచక్రవాహన చోదకులు గుంతల్లో కిందపడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. తాత్కాలిక మరమ్మత్తులు చేసినప్పటికీ వర్షపు నీరు నిల్వ ఉండడంతో తిరిగి గుంతలు ఏర్పడ్డాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు నిత్యం అక్కడి నుండే ప్రయాణిస్తుంటారు. కానీ స్పందన కొరవడిందని ప్రజలు అంటున్నారు. వర్షపు నీటితో పాటు మంచి నీటి ట్యాంకులు నిండి గుంతల్లోకి చేరుతున్నాయి. దీంతో రోజు రోజుకు గుంతలు పెద్దవిగా తయారవుతున్నాయి. భారీ వాహనాలు ప్రయాణించడానికి ఇబ్బందిగా మారింది. ధాన్యం సీజన్ కావడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి గుంతలను పూడ్చి శాశ్వత పరిష్కారం చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## మామిడి తోటల రైతులను ఆదుకోవాలి

నడిగూడెం, మే 11 (ప్రభాతవార్త)

అకాల వర్షాలకు, ఈదురుగాలులకు మామిడి కాయలు నేలరాలి రైతులు నష్టపోయినందున ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. వందల ఎకరాల్లో మామిడి తోటలు దెబ్బతినడంతో గిట్టుబాటు ధర లభించక రైతులు అప్పుల పాలయ్యారన్నారు. కౌలు రైతుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్నారు. అధికారులు జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపినప్పటికీ నేటికీ పరిహారం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించకపోవడం అన్యాయమన్నారు. ఎకరానికి రూ. 30 వేలు నష్టపరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మామిడి రైతులు అప్పుల ఊబి నుండి బయటపడడం కష్టసాధ్యమన్నారు. ఇప్పటికే తక్కువ ధరకు మామిడి కాయలను మార్కెట్లో అమ్మాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

## ఇందిరా అనాధాశ్రమంలో అన్నదానం

మునగాల, మే 11 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని ముకు ందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాధాశ్రమంలో మండలానికి చెందిన ఎన్టివి రిపోర్టర్ గంధం రాము, నాగమణి దంపతుల వివాహ వార్షికోత్సవం, వారి కుమారుడు సుతిక్ష్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత రాము మాట్లాడుతూ తమ బాబు పుట్టిన రోజు, తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు, అనాధలకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని ఇలా ప్రతి ఒక్కరు తమ కుటుంబంలో జరిగే వేడుకల సందర్భంగా అన్నదానం చేసి వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త గంధం సైదులు, భీమిశెట్టి వెంకన్న, గంధం నాగమణి, మేఘన, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి

కోదాడ టౌన్, మే 11 (ప్రభాతవార్త)

క్రీడలు స్నేహభావాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ జగిని ప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలో ఉమ్మడి జిల్లా వాసవి క్లబ్ సభ్యులకు నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేసి మాట్లాడారు. నేటి యువత క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుని క్రీడల్లో రాణించాలన్నారు. ఓటమి విజయానికి నాంది అని, క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో ప్రథమ బహుమతి కోదాడకు చెందిన యాద జశ్వంత్ అండ్ టీం, ద్వితీయ బహుమతి సూర్యాపేటకు చెందిన తొలకనూరి కృష్ణమూర్తి అండ్ టీం, తృతీయ బహుమతి కోదాడకు చెందిన జగిని ప్రసాద్ అండ్ టీం పోటీల్లో గెలిచి ఈ నెల 28న విజయవాడలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జరుగు పోటీలకు ఎంపికయ్యారు.




ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, గరిణె శ్రీధర్, జిల్లా గవర్నర్ వంగవీటి వెంకట గురుమూర్తి, ఐపీసీ చల్లా విజయశేఖర్, పైడిమర్రి సతీష్, దోగుపర్తి హైమావతి, జోన్ చైర్మన్ చల్లా లక్ష్మీనర్సయ్య, రేపాల వెంకట బ్రహ్మాజి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న పార్టీ బిఆర్ఎస్

కోదాడ రూరల్, మే 11 (ప్రభాతవార్త)



కార్యకర్తలే పార్టీకి పెట్టని కోటలని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని, దేశంలో ఇలాంటి పార్టీ లేదని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునగాల మండలం మాధవరం గ్రామానికి చెందిన ఇద్దరు బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందగా వారి కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ. 2 లక్షల విలువ గల పార్టీ ప్రమాద భీమా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 లక్షల సైన్యం ఉన్న పార్టీ కూడా ఇదేనన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వారికి ఉచిత భీమా చేసి, చనిపోతే వారి కుటుంబానికి అండగా ఉంటున్న పార్టీ కూడా ఇదేనన్నారు. సీఎం కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ల కృషి వలనే టీఆర్ఎస్ బిఆర్ఎస్‌గా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, బిఆర్ఎస్ నాయకులు ప్రదీప్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, కవిత, వీరు, మర్రి మోహన్, కాపర్తి మణికంఠ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపోపా ఆధ్వర్యంలో మైక్, పోడియం బహుకరణ

కోదాడ టౌన్, మే 11 (ప్రభాతవార్త)



ఆపోపా కోదాడ కార్యవర్గ సభ్యులు పైడిమర్రి రామారావు రూ. 22 వేల ఖర్చులతో ఆపోపా సంస్థకు ఆహుజా మైక్‌సెట్, పోడియంను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆపోపా కోదాడ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్, ప్రధాన కార్యదర్శి చారుగండ్ల రాజశేఖర్, కోశాధికారి ఒరుగంటి శ్రీనివాసరావు, రాష్ట్ర ఆపోపా అధ్యక్షులు ఇరుకుళ్ల చెన్నకేశవరావు, జనార్దన్, వెంకటరమణ, స్వామి శ్రీనివాసరావు, కృష్ణప్రసాద్, కాంతారావు పాల్గొని దాతను ఘనంగా సన్మానించారు.

## సీఎం కప్ క్రీడల్లో ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావాలి

కోదాడ రూరల్, మే 11 (ప్రభాతవార్త)

ఈ నెల 15 నుండి 17వ తేదీ వరకు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల్లో ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు భాగస్వాములు కావాలని కోదాడ డివిజన్ విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మునగాల మండలం నుండి ప్రధానోపాధ్యాయుడు సీతారామరాజు, పిడి ఆజంబాబా, నడిగూడెం మండలం నుండి ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు, పిఇటి నాగేశ్వరరావు, చిలుకూరు మండలం నుండి ప్రధానో పాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, పిడి సుధీర్‌రెడ్డి, అనంతగిరి మండలం నుండి ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, పిడి కొండలు, కోదాడ రూరల్ నుండి ఎంఈవో సలీం షరీఫ్, పిఇటి రవి, కోదాడ మున్సిపాలిటీ నుండి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, పిడి కొండలు, పిఇటి పార్వతిలను నియామకం చేసినట్లు తెలిపారు. జాబితాలో పేర్కొన్న ప్రధానో పాధ్యాయులు, పిడిలు, పిఇటిలు సంబంధిత ఎంపీడీవోలకు అందుబాటులో ఉండి క్రీడల విజయవంతానికి సహకరించాలని కోరారు.

## నేడు మండల కమిటీ సమావేశం

నడిగూడెం, మే 11 (ప్రభాతవార్త)

సీఎం కప్ నిర్వహణలో భాగంగా ఈ నెల 12న ఉదయం 10:30 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో యర్రయ్య తెలిపారు. ఎంపిపి, జడ్పీటీసి, తహసీల్దార్, ఎంఈవో, ఎస్ఐ, వ్యాయామ ఉపాధ్యాయులు, సమావేశానికి హాజరు కావాలని కోరారు. ఈ నెల 15 నుండి మండల స్థాయిలో నిర్వహించే సీఎం కప్‌పై చర్చించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు.

## సమ్మె విరమించేందుకు చొరవ చూపాలి

నడిగూడెం, మే 11 (ప్రభాతవార్త)

న్యాయమైన సమస్యల పరిష్కారానికై జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నందున సమస్యను పరిష్కరించి సమ్మెను విరమింపజేసేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని మండల సీపీఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. గురువారంకు వారు చేస్తున్న సమ్మె 14వ రోజుకు చేరింది. సమ్మెకు ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వం బెదిరింపు చర్యలకు పాల్పడడం సరైంది కాదన్నారు. ప్రొబేషన్ కాలం పూర్తి అయినందున వెంటనే సర్వీస్‌ను క్రమబద్దీకరించి న్యాయం చేయాలని కోరారు. గ్రామాల్లో పనులు స్తంభించి జనం ఇబ్బందులు పడుతున్నందున సమ్మె విరమింపజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో వారి సమ్మెకు తమ పూర్తి మద్దతు ప్రకటించి ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామన్నారు.

## క్షయ వ్యాధి రహిత సమాజాన్ని స్థాపిద్దాం

మునగాల, మే 11 (ప్రభాతవార్త)



క్షయ వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో గురువారం రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి నివారణ నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ మాట్లాడుతూ క్షయ వ్యాధి రహిత సమాజాన్ని స్థాపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. 2025వ సంవత్సరం వరకు క్షయ వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో 16 మంది నుండి కళ్లె పరీక్షలు నిర్వహించి శాంపిల్స్‌ను లేబోరేటరీకి పంపించినట్లు తెలిపారు. వ్యాధి వచ్చిన వారు భయపడాల్సిన అవసరం లేదని, వ్యాధిగ్రస్తులకు కావాల్సిన మందులను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి పూర్తిగా తగ్గిపోతుందన్నారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ సహాయ సహకారాలను గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రావుల వినోద, టిబి సూపర్‌వైజర్ నిమ్మల వెంకటేశ్వర్లు, ఎన్‌టిఎల్ఎస్ భార్గవి, ల్యాబ్ టెక్నీషియన్ స్వాతి, ఎఎన్ఎంలు సుచరిత, మమత, ఆశా వర్కర్లు మయూరి, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల, మే 11 (ప్రభాతవార్త)



పట్టణంలోని 1వ వార్డు శివనేనిగూడెం వాసి శివరాత్రి లింగయ్య గురువారం మృతి చెందారు. వార్డు కౌన్సిలర్, బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ లింగయ్య మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్దన్, శివరాత్రి కొండలు తదితరులు ఉన్నారు.

## రేవంత్‌రెడ్డి యాదవ, కురుమ జాతికి వెంటనే క్షమాపణలు తెలపాలి

నల్లగొండ టౌన్, మే 11 (ప్రభాతవార్త



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను దూషిస్తూ మాట్లాడినందుకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వెంటనే యాదవ, కురుమ జాతికి క్షమాపణలు చెప్పాలని జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీని దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను దూషిస్తూ, అర్థరహిత పదజాలంతో కుసంస్కారంగా మాట్లాడడం చాలా బాధాకరమన్నారు. వెంటనే రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పకపోతే సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు మామిడి పద్మ, కౌన్సిలర్లు ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్, గోగుల శ్రీనివాస్ యాదవ్, జిల్లా యాదవ సంఘం యువజన అధ్యక్షుడు చందు వంశీ యాదవ్, పెద్దగోని వెంకన్న యాదవ్, బెల్లి నాగరాజు యాదవ్, చల్లా కోటేష్ యాదవ్, బోయిన శివకుమార్ యాదవ్, వజ్జ శ్రీనివాస్‌యాదవ్, కొనుకుంట్ల రాజు యాదవ్, సాయి యాదవ్, సైదులు యాదవ్, దాసరి సతీష్ యాదవ్, తరాల అరుణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం దిగుమతిని త్వరగా పూర్తి చేయాలి

చిట్యాల, మే 11 (ప్రభాతవార్త



రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతిని త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సూచించారు. గురువారం స్థానిక తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్, ఆర్ఐ లింగస్వామిలతో కలిసి మండల పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలును సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పలు రైస్ మిల్లులను తనిఖీ చేసి యాజమాన్యానికి వీలైనంత త్వరగా ధాన్యం దిగుమతి చేసుకోవాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని ఆయన సూచించారు.

## నూతన ఎస్సై సురేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన నందికొండ కౌన్సిలర్లు

నాగార్జునసాగర్, మే11, (ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ విజయపురి టౌన్ నూతన ఎస్సైగా వి. సురేష్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నందికొండ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో గురువారం పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,రమావత్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు రమావత్ మోహన్ నాయక్, ఆదాసు విక్రమ్ తదితరులు ఉన్నారు.

# దశల వారీగా వార్డుల అభివృద్ధి

చిట్యాల, మే 11 (ప్రభాతవార్త



మున్సిపాలిటీలోని పలు వార్డులను దశల వారీగా అభివృద్ధి చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని 10వ వార్డు నుండి భువనగిరి రోడ్డులో ఇమ్మడి వెంకన్న ఇంటి నుండి కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి ఇంటి వరకు డ్రైనేజి నిర్మాణానికి స్థానిక కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజి సమస్య ఉందని కౌన్సిలర్ మౌనిక శేఖర్ తెలిపారన్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు సమస్యను విన్నవించగా నిధులు మంజూరు చేశారని తెలిపారు. కౌన్సిలర్‌గా గెలిచిన నాటి నుండి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు, వార్డు అభివృద్ధే తన ధ్యేయమని, వార్డులో ప్రతి సమస్యను పరిష్కరించి మున్సి పాలిటీ పరిధిలోనే 10వ వార్డును ఉత్తమ వార్డుగా అభివృద్ధి చేస్తానని కౌన్సిలర్ మౌనిక శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, జిట్ట పద్మ బొందయ్య, కోఆప్షన్ సభ్యులు సల్మా శుకూర్, సింగిల్‌విండో డైరెక్టర్ జగిని భిక్షంరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు గంట్ల శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి జిట్టా చంద్రకాంత్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తేరట్‌పల్లి హనుమంతు, కనకదుర్గ గుడి చైర్మన్ షీలా సత్యనారాయణ, గ్రంథాలయ చైర్మన్ దాసరి నరసింహ, నాయకులు బొబ్బిరెడ్డి, రవి పంతులు, మండది జనార్ధన్‌రెడ్డి, ఇమ్మడి వెంకన్న, చిత్రగంటి ప్రవీణ్, స ంతు సింగ్, చింతపల్లి భిక్షం, ఇస్తారి తదితరులు ఉన్నారు.

# బిజెపిని ఓడించడమే లక్ష్యం

నల్లగొండ టౌన్, మే 11 (ప్రభాతవార్త




రాబోయే ఎన్నికలు అన్ని పార్టీలకు జీవన్మరణ సమస్యగా ఉందని, అన్ని పార్టీలు మనుగడ కోసం ఆరాటపడుతున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని దొడ్డి కొమురయ్య భవనంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశం సయ్యద్ హాశం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయని, ప్రజల మద్దతు కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నాయని, ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. భవిష్యత్‌లో రాష్ట్రంలో వేగంగా రాజకీయాలు మారు ్ చేసుకుంటున్నాయని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలు చేస్తుందని, భవిష్యత్‌లో మరిన్ని ఉద్యమాలు చేయాలని పిలుపు నిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను వెలికితీసి ఉద్యమాలు చేసి పార్టీ నిర్మాణ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అన్ని పార్టీలు ఇస్తున్న హామీలు అమలుకు నోచుకునే విధంగా లేవని వాటిని ప్రజలకు వివరించి చైతన్య పరచాలని కోరారు. రాష్ట్రంలో కెసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు చేయాలని అప్పుడే ప్రజలు ఆదరిస్తారన్నారు. హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఉద్యమాలతో ఒత్తిడి తీసుకు వస్తున్నామని తెలిపారు. మోదీ మరోసారి అధికారంలోకి వస్తే ప్రజా సంపద కనుమరుగు అవుతుందని ఆరోపించారు. ఒకే దేశం ఒకే మతం ఒకే పార్టీ విధానాన్ని అమలు చేయాలని మోదీ ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు. మోదీ, అమిత్‌షా, అంబానీ, అదాని, ఆర్ఎస్ఎస్‌తో దేశంలో త్రిబుల్ ఇంజన్ పాలన సాగిస్తున్నారని, చాయ్ వాలా దేశాన్ని అమ్మేస్తున్నాడని, ఇప్పటికైనా ప్రజలు అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు. మోదీకి సన్నిహితంగా ఉండే పార్టీలన్నీ ఆయన విధానాలు నచ్చక దూరమవుతున్నాయని, ప్రతిపక్ష పార్టీలన్నీ మోదీకి వ్యతిరేకంగా ఏకమవుతున్నాయన్నారు. దేశంలో బిజెపికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని నిలబెట్టేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నాలు చేస్తున్నాయని, మోదీని గద్దె దించడమే లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి అయిలయ్య, మల్లేష్, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, సిహెచ్. లక్ష్మీనారాయణ, కూన్‌రెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన



అనంతగిరి, మే 11 (ప్రభాతవార్త

మండల పరిధిలోని ఖానాపురంలో మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎంపిటిసి గింజుపల్లి రమేష్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ముఖ్యమంత్రి కెసిఆర్ మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిధులు మంజూరు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా రూపుదిద్దేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, ఎంపీవో జగదీష్, విద్యా కమిటీ చైర్మన్ ఉయ్యాల రాంప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు విజయరాణి, అంగన్‌వాడీ టీచర్ దేవేంద్ర, సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.

## బాల మేధావులను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

కోదాడ రూరల్, మే 11 (ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాల మేధావులను ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 12 సంవత్సరాల ఏడు నెలల వయస్సులోనే 10వ తరగతిలో 7.8 జిపిఎతో ఉత్తీర్ణుడైన విద్యార్థి ముప్పాల విష్ణువర్ధన్‌ను ఆయన అభినందించి మాట్లాడారు. పిల్లల్లో అసాధారణ ప్రతిభా పాటవాలు ఉంటాయని తల్లిదండ్రులు వాటిని గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుతాలు సాధిస్తారన్నారు. భవిష్యత్‌లో మరెన్నో రికార్డులు సాధించి తెలంగాణకు పేరు తేవాలన్నారు. అరుదైన తెలివితేటలు గల విద్యార్థులకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌తో పాటు అతని తండ్రి శ్రీకాంత్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సిఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి



అడవిదేవులపల్లి మే 11 ప్రభాతవార్త

మండలకేంద్రంలో నిర్వహించే సిఎం కప్ క్రీడా టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని మండల ఎంపిపి బాలాజీనాయక్ కోరారు. గురువారం మండలకేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రజా ప్రతినిధులు, మండలస్థాయి అధికారులు సిఎం కప్ క్రీడా ఏర్పాట్ల కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి బాలాజీనాయక్ మాట్లాడుతూ మండలకేంద్రంలో మండలస్థాయిలో ఈనెల 15, 16, 17తేదీలలో మూడు రోజులపాటు నిర్వహించే కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్ క్రీడాపోటీలలో ఆసక్తి గల పురుష, స్త్రీ క్రీడా కారులు పాల్గొనాలని, అదేవిధంగా ఫుట్‌బాల్ క్రీడాపోటీలకు పురుషులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నందున వారి టీం వివరాలను అందజేయాలని తెలిపారు. క్రీడలలో గెలుపొందిన మొదటి, రెండవ స్థానాలలో విజేతలకు ప్రభుత్వం నుండి అందజేసే నగదు బహుమతితో దాతల నుండి విరాళాలు సేకరించి బహుమతులు అందజేస్తామ న్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విజేత టీంలను నల్లగొండలో ఏరా ్టు చేసిన క్రీడాపోటీలలో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల పరిధిలోని గ్రామాల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కుర్ర సైదులు, వైస్‌ఎంపిపి కూరాకుల మల్లేశ్వరి గోపీనాథ్, ఎం పిడివో షరీఫ్, ఎంఆర్‌వో రఘు, ఎంపివో లలిత, ఆర్‌ఐ రామకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు ఆరంభం

మేళ్ళచెరువు మే 11 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి ఉత్సవ కార్యక్రమాలు అత్యంత ఘనంగా ఆరంభమయ్యాయి. స్వామివారికి సింధూరంతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, హారతులు, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, ఆలయ అర్చకులు సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు మాట్లాడుతూ నేటి నుండి హనుమాన్ జయంతి ఆదివారం రోజు రాత్రి వరకు నిరంతరం అభిషేకములు, తమలపాకులతో అర్చనలు, హనుమాన్ చాలీసా పారాయణములు నిర్వహిస్తామని, ఆదివారం జయంతి రోజు స్వామివారి కళ్యాణ ఉత్సవం, అన్నప్రసాదవితరణ, గ్రామోత్సవం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గ్రామ ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఉత్సవ కార్యక్రమాలలో



పాల్గొని హనుమాన్ సీతారామలక్ష్మణుల అనుగ్రహం పొందాలని కోరారు. ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.

# బిసిలు తమ హక్కులకై పోరుబాట పట్టాలి

**- బిసి సంక్షేమసంఘం కన్వీనర్ ధనుంజయనాయుడు**

హుజూర్‌నగర్ మే 11 ప్రభాతవార్త

బిసిలు తమ హక్కులకై పోరుబాట పట్టాలని బిసి సంక్షేమసంఘం సూర్యపేట జిల్లా కమిటి కన్వీనర్ ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. గురువారం హుజూర్‌నగర్ బిసి సంక్షేమసంఘం పట్టణ ఆఫీర్ బ్యారర్స్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో బిసిలు ఇంకా వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్నారన్నారు. కేంద్రంలో 75 మంత్రిత్వ శాఖలు ఉన్నాయని బిసిలు అభివృద్ధి చెందాలంటే బిసచీలకు ఒకప్రత్యేక మంత్రిత్వశాఖ ఉండాలని జాతీయ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నేతృత ్వంలో అనేక సంవత్సరాలుగా ఉద్యమిస్తున్నప్పటికీ పాలకుల చెవికి ఎక్కడం లేదన్నారు. దేశంలోని ప్రధాన పార్టీలన్నీ బిసి జనగణనకు మద్దతు ఇస్తున్నప్పటికీ ఎన్‌డిఏ ప్రభుత్వం పట్టించు కోకపోవడం శోచనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీపథకంలో పని చేస్తున్న వారు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు మాత్రమే ఉన్నారని, వారి కడుపునింపే ఈ పథకాన్ని ఎత్తివేసే



ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ సమావేశానికి హుజూర్‌నగర్ పట్టణ బిసిసంక్షేమసంఘం అధ్యక్షులు బొడ్డు గోవిందరావు అధ్యక్షతన వహించగా జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ ధూళిపాల శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు చేపూరి నర్సింహాచారి, ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బండి నాగేశ్వరరావు, కర్నె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కఫ్ 2023కి ధరఖాస్తులు చేసుకోవాలి

హాలియా, ప్రభాతవార్త. మే 11:

సీఎం కఫ్ 2023 క్రీడా పోటీలలో పాల్గొనడానికి అనుముల మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన 15 నుంచి 36 సంవత్సరాల యువతి, యువకులు ఈనెల 14వ తేదీ వరకు అనుముల మండల ఎంపీడీవో కార్యాలయంలో ధరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో గోళ్ల లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాల్లో భాగంగా అథ్లెటిక్స్, పుట్‌బాల్, కబడ్డీ, ఖో..ఖో.. , వాలీబాల్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఈనెల 15 నుంచి 17వ వరకు మండల స్థాయిలో, 22 నుంచి 24 వరకు జిల్లా స్థాయిలో, 28 నుంచి 31 వరకు రాష్ట్ర స్థాఇలో క్రీడా పోటీల నిర్వహాణ ఉంటుందని పేర్కొన్నారు. మిగితా వివరాలకు పీడీ వెంకట్‌రాం ఫొన్ 9440181112 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



జలాల్పురం గ్రామానికి చెందిన పర్వతం మహేష్(30) వృత్తి రీత్యా ఇనుప సామాన్ బేరం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గురువారం ఏడు గంటలకు జలాల్పురం నుండి పోచంపల్లి వైపు బైకుపై వస్తుండగా జలాల్పురం గ్రామ శివారులోని అట్టల ఫ్యాక్టరీ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. అటుగా వెళుతున్న వారు సమాచారం అందించడంతో ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా వ్యక్తి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య ధన్యలక్ష్మి, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు.

## సిఎం కప్ క్రీడలకు దరఖాస్తు చేసుకోండి

**-ఎంపిడివో**

దామరచర్ల మే 11 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 15నుండి జరగనున్న సిఎం కప్ క్రీడాపోటీలకు ఆసక్తిగల క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవాలని గురువారం ఎంపిడివో ఎ.జానయ్య తెలిపారు. ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలలో పాల్గొనేందుకు15 నుండి 36 సంవత్సరాలలోపు స్త్రీ, పురుష క్రీడాకారులు ఈనెల 14లోపు స్థానిక ఎంపిడివో కారా ్యలయంలోని సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ ఖాదిర్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. 15నుండి 17వరకు మండలస్థాయి, 22నుండి 24వరకు జిల్లాస్థాయి, 29నుండి 31వరకు రాష్ట్రస్థాయి పోటీలు జరుపుతారని తెలిపారు.ఆయా క్రీడలలో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి, జిల్లా స్థాయిలో ప్రతిభ చూపినవారిని రా ష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసి ముఖ్యమంత్రి కప్ అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతిభ కలిగిన, ఆసక్తి గలిగిన క్రీడాకారులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

దామరచర్ల మే 11 ప్రభాతవార్త

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 12న నిర్వహించనున్నట్లు ఎంపిడివో జానయ్య తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష చేపట్టాలని కోరారు.

## ఈ నెల 13, 14 తేదీలలో నేరేడుచర్లలో షటిల్ పోటీలు

నేరేడుచర్లటౌన్ మే 11 ప్రభాతవార్త

ఈనెల 13, 14 తేదీలలో నేరేడుచర్లలో షటిల్‌క్లబ్ విద్యానగర్ ఆధ్వర్యంలో షటిల్ పోటీలు నిర్వహిస్తున న్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 13న స్థానిక క్రీడాకారులకు, 14న నల్లగొండ, సూర్యపేట, ఖమ్మం జిల్లాల క్రీడాకారులకు డబుల్ షటిల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు, ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 12లోగా తమ భాగసా ్వమి పేరుతో నమోదు చేసుకోవాలని కోరారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ, పంచమ బహుమతులు ఇవ్వనున్నట్లు, క్రీడాకారులకు భోజన వసతి కల్పిసు ్తన్నట్లు ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జూనియర్ పంచాయితి కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

**...,బాలు నాయక్, పల్లా దేవేందర్‌రెడ్డి**

దేవరకొండ,11మే,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ,దేవరకొండ మాజి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్,ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డిలు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని స్థానిక ఆర్‌డివో కార్యాలయం ముందు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న శాంతియుత నిరవధిక సమ్మెకు వారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితి కార్యదర్శులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన కోరారు. ఆయన వెంట పిసిసి మెంబర్ జాల నరసింహారెడ్డి, ఎంపి సిరాజ్ ఖాన్, వెంకటయ్యగౌడ్, వెంకటేశ్వర్‌రావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి, లచ్చిరాం, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ,సర్పంచ్ నర్యనాయక్, వంగూరి వెంకటేశ్వర్లు, కుమార్ నాయక్, పంచాయితి కార్యదర్శులు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వాహనాల తనిఖీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

టీఎస్ ఆర్టీసీ, రవాణా శాఖ సంయుక్త నిర్వాహణలో ఆర్టీసీ ఆదాయానికి గండి కొట్టే కోరుట్ల-రాయికల్ రూట్లలో నడిచే ప్రైవేట్ వాహనాలను తనిఖీ చేశారు. పరిమితికి మించి ప్రయాణీకులకు తీసుకెళ్తున్న 30వాహనాలను చెక్ చేసి 6వాహనాలకు సీజ్ చేసి, సుమారు రూ. 70వేల వరకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రంజిత్, డిపో మేనేజర్ లక్ష్మీప్రసూన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంతో శిశువు మృతి

జగిత్యాల, ప్రభాతవార్త :



ఓ వైపు తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రభుత్వాసుపత్రుల్లోనే పురుడు పోసుకోవాలని,అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది.కానీ పలు ఆసుపత్రుల్లో మాత్రం వైద్యుల నిర్లక్ష్యంతో రోగులు ఏమైపోతారో తెలియని పరిస్థితి నెలకొంటుంది.తాజాగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతాశిశు కేంద్రంలో గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన శిశువు మరణించిన సంఘటనలో బాధిత కుటుంబ సభ్యులు చేసిన ధర్నాలో బిజెపి జగిత్యాల అసెంబ్లీ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి తదితరులతో కలిసి అట్టి ధర్నాలో పాల్గొన్న బిజెపి జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్‌మోహన్,ఈకార్య క్రమంలో యువమోర్చా సారంగాపూర్ అధ్యక్షులు దీటి వెంకటేష్, సామల సతీష్,మోహన్‌రెడ్డి,సతీష్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి తగున్యాయం చేసి,మాత శిశు కేంద్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఇంత నిర్లక్ష్యంతో ఎలా వ్యవహరిస్తారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోగుల కుటుంబ సభ్యులతో పాటు బంధువులు కూడా ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్నారు.ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు.నిర్లక్ష్యం చేసిన వైద్యులపై చర్యలు తీసుకోవాలంటూ ప్రతిపక్ష పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎలిగేడులో గుడుంబా స్థావరాలుపై దాడి



ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండల కేంద్రంలో గుడుంబా అమ్ముతున్నారని పక్కా సమాచారంతో పెద్దపల్లి ఎక్సైజ్ సీఐ ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎస్సై మనిషా రాథోడ్ ఆధ్వర్యంలో గుడుంబా శిబిరాలపై దాడి చేసి 100 లీటర్ల గుడుంబా పటికను నిల్వ ఉంచుకున్న కోట బూదమ్మ,కోట రాజయ్య అరెస్టుచేసి తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై మనీషా రాథోడ్ తెలిపారు. కొంతకాలంగా రహస్యంగా వడ్డెరకాలనీలో గుడుంబా తయారు చేస్తూ విక్రయిస్తున్నారని నిషేధిత గుడుంబా తయారుచేసి అమ్మితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ రైడ్ లో హెడ్ కానిస్టేబుల్ శరత్,కానిస్టేబుల్స్ దిలీప్, మోషేను, కార్తీకులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ వివాహాలకు సర్పంచ్ పెండ్లీ కానుకలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొంగోని అరుణ ఎల్లయ్యల కుమార్తె సాహిత్య వివాహం సాయితో గురువారం దేశాయిపల్లి ఫంక్షన్ హాల్ లో జరుగగా దీనికి గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య, మాజీ సర్పంచ్ సత్యనారాయణ లు హాజరై పెండ్లీ కానుకగా సాహిత్య కు సర్పంచ్ 5016 లు నగదు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా మండలంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన పోడ పత్రప్ నర్సమ్మ కనుకయ్యల రమ్య వివాహం రెడ్డిపల్లి కి చెందిన రాజుతో అదే గ్రామంలో గురువారం జరుగగా సర్పంచ్ హాజరై పెండ్లీ కానుకగా 5016 లు నగదు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు చింతల రాజయ్య, సత్తిరెడ్డి, పైడిమల్ల శ్రీనివాస్, పోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి మున్నూరుకాపులు వెన్నెముక్కలు

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :

వ్యవసాయ రంగానికి మున్నూరుకాపులు వెన్నెముకలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.గురువారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా కేంద్రంలో మున్నూరుకాపు కళ్యాణ మండల నిర్మాణం కోసం రూ.30 లక్షల నిధుల ఉత్తర్వులు సంఘ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్నూరుకాపుల అభివృద్ధికి పార్టీలకతీతంగా సహకారాన్ని అందిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కుల వృత్తులకు ప్రోత్సాహకాలు అందిస్తూ అన్నివర్గాలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం సంఘ నాయకులు ఎమ్మె ల్యేను ఘనంగా సన్మానించి నిధులు మంజూరు చేసేందుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ మున్నూరుకాపు సంఘం సెక్రెటరీ జనరల్ హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి



కెసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు బంధు,రైతుభీమా,ఉచిత కరెంట్ వంటి పథకాలు అమలు చేస్తున్నారని,అలాగే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గత 70 ఏళ్లలో జగిత్యాల నియోజకవర్గంలో జరుగని అభివృద్ధిని తన 4 ఏళ్ల పదవికాలంలోనే చూపించా రన్నారు. నియోజక వర్గంలో పలు కులాల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేయడంతో ఆ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నారు.జిల్లా అధ్యక్షులు బాధినేని రాజేంధర్ మాట్లాడుతూ కళ్యాణ మండపానికి నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరుకాపు సంఘం సెక్రెటరీ జెనెరల్ హరి అశోక్‌కుమార్,జిల్లా అధ్య క్షులు బండారి రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి తోట మల్లికార్జున్, కౌన్సిలర్లు సమిండ్ల శ్రీనివాస్,కూసరి అనిల్ కుమార్, పిట్ట ధర్మరాజు,చుక్క నవీన్, కొలగాని సత్తన్న,కూతురు శేఖర్,దావ సురేష్,దీటి అంజ య్య, బండారి విజయ్,క్యాస రఘు నంద న్‌రెడ్డి, వొడ్నాల రాజశేఖర్,కాశెట్టి తిరుపతి, పుప్పాల కిషోర్ కుమార్,లైసెట్టి వెంకట్, హరి కిరణ్, తూంగురి సురేష్,అంగలి రాజం, భూమయ్య, ఆడప గంగన్న,చిట్ల రవి,ములాసపు రాజన్న, కొలగాని మధుసుదన్,గోవిందుల రాజన్న, జంగిలి మల్లికార్జున్, మంగ ళారపు మహేష్, నాదేపు శంకర్, గురు నాథం లింగారెడ్డి, సిరిపురం రాజేశం, బండారి విజయ్,శీలం సురేందర్, శీలం ప్రవీణ్,అత్తినేని శ్రీనివాస్, కొలగాని శ్రీనివాస్, ఎనుగుల రాజేం ధర్, నీలి ప్రతాప్,తీగల సూర్య ప్రసాద్, కొలగాని రాజు,కొలగాని లచ్చన్న, తోట లక్ష్మణ్,సంఘ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి నృసింహా ఆలయాన్ని దర్శించుకున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి గురువారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవస్థానం పక్షాన అధికారులు,అర్చకులు పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే స్వామివారి శేష వస్త్రంతో పాటు చిత్రపటాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్,రెనవేషన్ కమిటీ సభ్యులు అక్కనపెల్లి సురేంధర్,వేముల నరేష్,స్తంభంకాడి మహేష్,చుక్క రవి,తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం కంటి వ్యాధులతో బాధపడుతున్న వారి కోసం గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తూ కంటి సమస్యలను పరిష్కరిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి గొల్లె కావేరి భూమేష్,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్యలు అన్నారు.గురువారం ధూళికట్ట గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నిస్సి క్రిస్టినా హెల్త్ ఎడ్యుకేటర్ రాజేశ్వరి,క్యాంపు వైద్యాధికారి స్వప్న,ఏఎన్ఎం దేవేంద్ర,లతలతో పాటు ఆశలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## దేవాలయ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను పరిశీలన

(వార్తకు స్పందన)

### దేవాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంతరావు

### అక్రమ నిర్మాణం తొలగించాలని ఈవో వేణుగోపాల్‌కు ఆదేశాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అన్యక్రాంతమవుతున్న రెవెన్యూ దేవాలయ భూములు అనే కథనం ఏప్రిల్ 14న ప్రచురణ కాగా దేవాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రావు అక్రమ నిర్మాణాలను పరిశీలించి వెంటనే తొలగించాలని జగిత్యాల ఈవో వేణుగోపాల్‌కు ఆదేశాలు జారీ చేశారు.జగిత్యాల పట్టణంలో గల శ్రీ రాజరాజేశ్వర స్వామి ధర్మశాల యొక్క భూమిలో అక్రమదారులు నిర్మించిన అక్రమ నిర్మాణాలను దేవాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంతరావు,కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ చంద్రశేఖర్ ఆలయ ఈవో పి.వేణుగోపాల్‌తో కలిసి గురువారం పరిశీలించారు.ఈ అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఈవో పి.వేణుగోపాల్‌కు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఈవోలు,సాదయ్య, కాంతరెడ్డి, సిబ్బంది రవి,భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్షపరులకు అన్నదానం నిర్వహించిన ఎన్నారై

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ధార బోయిన నర్సింగ యాద్ మామ అత్త మ్మలు కీర్తి శేషులు సామల శ్యామల లక్ష్యం రాజముల కొడుకు సామల ఆదిత్య యూఎస్ఏ వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం గురువారం అబ్బాలయంలో హను మాన్ దీక్ష పరులకు అన్నదానం నిర్వహించారు.

## నిరుపేదలకు అన్నప్రసాదం అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన చింతకింది చంద్రశేఖర్-లలిత ఇంట్లో గురువారం సత్యనారాయణ స్వామి వ్రతం చేపట్టారు. ఈ వేడుకల్లో అన్నం మిలిగిపోవడంతో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన ్నం అనిల్ సేవాదళ్ సభ్యులకు సమాచారం అందజేశారు. స్పందించిన సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు మిగిలిన అన్నాన్ని నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎవరి ఇండ్లలో మిగిలిన అన్నాన్ని పడవేయకుండా తమకు సమాచారం అందజేస్తే అట్టి అన్నాన్ని నిరుపేదలకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు దినేష్, రోహిత్, కార్తీక్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో సిఓఈ విద్యార్థుల ప్రతిభ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:




ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలలో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కేంద్రం అల్గునూర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. దేవేందర్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగం నుండి రాష్ట్రస్థాయి ఐదవ మార్కు 1000 కి గాను 990 మార్కులు, జి. శృతి సాధించినట్లు తెలిపారు. ఎంపిసి విభాగం నుండి 985 మార్కులు కె. అంకిత సాధించారు. అంతేకాకుండా ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 900 కు పైగా మార్కులు 46 మంది సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగం నుండి రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులు 464 ఇద్దరు విద్యార్థినిలు ఎస్. గాయత్రి, ఏ, వర్షిని సాధించారు. 463 మార్కులు నలుగురు విద్యార్థులు జి. సిద్ధార్థ, కె. నందన, ఎం. శ్రీనిధి, కె. హర్షిని సాధించారు. మొత్తం మీద ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో 22 మంది 450 కి పైగా మార్కులు సాధించారు. ఈ విధంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల కరీంనగర్ ప్రాంతీయ సమన్వయాధికారి అనంత లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్ ను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## సారంపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ఒకరు అక్కడికక్కడే మృతి

తంగళపల్లి, ప్రభాతవార్త :





తంగళపల్లి మండలం సారంపల్లి వద్ద ప్రధాన రహదారిపై గురువారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేశాయిపల్లె గ్రామానికి చెందిన గట్టు బాల్‌రెడ్డి అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తల పగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య ఉమ, ఇద్దరు కూతుళ్ల కృతిక, సాత్వికలు ఉన్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెళ్లికి ఆర్థిక సహాయం

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని బామ్లూనాయక్ సర్పంచ్ బదావత్ రాజు నాయక్ మరోసారి పేదింటి పెళ్లి కూతురుకు అండగా నిలిచారు. గత నాలుగు సంవత్సరాల నుంచి రాజు నాయక్ సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి నుంచి గ్రామంలో జరిగే ప్రతి ఆడపిల్ల పెళ్లికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. ఇందులో భాగంగానే గ్రామంలో గురువారం జరిగిన బదావత్ రాజేశ్వరి తిరుపతి కూతురు సరిత వివాహానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రతీ పేద ఇంటి ఆడబిడ్డ పెళ్లికి రాజు నాయక్ దంపతులు తమవంతుగా 10వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం గ్రామస్తులతోపాటు చుట్టూ పక్కల వారు అభినందిస్తున్నారు.

# మహిళల భద్రత, సైబర్ క్రైమ్‌పై అవగాహన

తిమ్మాపూర్, ప్రభాత వార్త:




మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ పోలీస్ డిపార్ట్‌మెంట్ సహకారంతో మహిళల భద్రత, సైబర్ క్రైం, డ్రగ్స్, ర్యాగింగ్ నిరోధంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు డ్రగ్స్ మొదలు చెడు వ్యసనాలకు సరికాకుండా తల్లిదండ్రుల కలలను నేరవేరాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ నుండి విచ్చేసిన అధికారులు మహిళల భద్రత, సైబర్ క్రైం, ర్యాగింగ్ పై చేయు సూచనలు శ్రద్ధగా వినాలని విద్యార్థులను కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... డ్రగ్స్ ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రుల కల నేరవేర్చాలన్నారు. ఏఆర్ డిసిపి ప్రతాప్ మాట్లాడుతూ... సైబర్ మోసాలకు గురి కావద్దని అన్నారు. సైబర్ మోసాలు, ర్యాగింగ్ నిరోధానికి చేసే సూచనలను శ్రద్ధగా వినాలని తెలిపారు. కళాశాలలో ర్యాగింగ్ వల్ల విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు వివరిస్తూ డ్రగ్స్ మొదలగు వంటి వెల్లవద్దని అలాగే ర్యాగింగ్ చట్టాలు చాలా తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... సైబర్ మోసాలకు గురికావొద్దని సూచించారు. టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా మోసాలకు గురి అయినట్లయితే వెంటనే డయల్ 100 లేదా 1930 నెంబర్లకు ఫోన్ చేయాలని లేదా ఎస్ఓఎస్ ఆప్ ద్వారా ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు తెలిపారు.

## తేమ సాకుతో రైతులను నిండా ముంచుతున్న వ్యాపారులు

### -- 40 కిలోల బస్తాకు 5 నుండి 6 కిలోల కటింగ్

### -- మార్కెట్ గేటుకు ట్రాక్టర్లు అడ్డుపెట్టి నిరసన తెలిపిన రైతులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



రైతులు ఎండనక వాననక అహర్నిశలు శ్రమించి తమ రక్తాన్ని చమటగా మార్చి పండించిన పంటలను అమ్ముకోవడానికి వచ్చిన రైతులను వ్యాపారులు తేమ సాకుతో కటింగ్ పెట్టి నిండా ముంచుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకునే నాథుడే కరువయ్యాడని రైతులు వాపోతున్నారు. జమ్మికుంట మార్కెట్‌లో రైతులను నిండా ముంచుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. తేమ సాకు చెప్పి కటింగ్ ల పేరుతో 40 కిలోల బస్తాకి 5 కిలోల నుండి 6 కిలోల కటింగ్ చేస్తున్నారని దీని పైన అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని రైతులు ఏం చేయాలో తెలియక మార్కెట్ గేటు వద్ద లోడ్‌చేసిన ట్రాక్టర్ అడ్డం పెట్టి తమ నిరసన తెలిపారు. ఒక క్వింటాల్ 10 నుండి 15 కిలోలు కటింగ్ చేస్తే మేము ఎలా బతికిలేదని రైతులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## మిల్లర్లలో మార్పు వచ్చేనా ?

పాలకుర్తి, ప్రభాతవార్త.

అకాల వర్షాలతో నిండా మునిగిన రైతులను కోత పేరుతో మిల్లర్లు నిలువు దోపిడీ చేస్తుండటంపై మావోయిస్టులు కన్నెర్ర చేశారు. వారి హెచ్చ రికలతో నైనా మిల్లర్లలో మార్పు వచ్చేనా అనే అభిప్రా యాలు సర్వత్రా వ్యక్తమ వుతున్నాయి. మావోయిస్టు పార్టీ జయశంకర్, మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ బుధవారం అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎకరాకు 50వేల రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మిల్లర్లు కూడా ఈ విషయంలో తమ వైఖరిని మార్చుకోవాలని అన్నారు. 5 కిలోల నుంచి పది కిలోల వరకు మిల్లర్లు తరుగు తీస్తున్నారని, రైతులు పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారని జెఎండబ్ల్యూపి డివిజన్ కమిటీ కార్య ్యదర్శి వెంకటేష్ పేర్కొన్నారు. పేద రైతుల అప్పులు మాఫీ చేయాలని, కౌలు రైతులకు నష్టపరిహారం వర్తింపజేయాలని వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ హెచ్చరికలతోనైనా రైతులకు మేలు జరగాలని పలువురు రైతులు ఆశిస్తున్నారు. పాలకులు, ప్రతిపక్షాలకు చెందిన నాయకులు, మిల్లర్ల కోతల విషయంలో మిల్లర్లతో మాట్లాడిన న్యాయం జరుగడం లేదని రైతులు వాపోతున్నారు.

## అంజన్న జయంతోత్సవాలలో పోచంపల్లి పట్టు వస్త్రాల సమర్పణ

మల్యాల, ప్రభాత వార్త:



సికింద్రాబాద్ శ్రీ గణేష్ టెంపుల్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి ఎస్ఎస్ జయరాజు ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ప్రారంభం కానున్న కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతోత్సవాల చరిత్రలోనే మొట్టమొదటిసారిగా పోచంపల్లి చేనేత పట్టు వస్త్రాలను శ్రీ స్వామివారికి సమర్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు గురువారం కొండగట్టులో పరిశుభ్రమైన పరిసర ప్రాంతంలో నిష్టతో చేనేత మగ్గం పనులను ఆలయ ఏవో వెంకటేష్ ట్రస్టీ బోర్డు చైర్మన్ మారుతి ప్రారంభించారు. జయంతి మొదటి రోజు శుక్రవారం శోభాయాత్రతో పట్టు వస్త్రాలను స్థానిక ఎమ్మెల్యే రవి శంకర్ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి సమర్పించనున్నట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాస్, పోచంపల్లి చేనేత కళాకారులు గుర్రం శ్రీను, సంతోష్, జాపయ్య, కరుణాకర్, గణేష్ లు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్ మహిళల ఖాతాలకు పెరుగుతున్న ఆదరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఇటీవల నూతనంగా ప్రారంభించిన పోస్టాఫీస్ మహిళా ఖాతాలకు అనూహ్య స ్పందన లభిస్తుందని గోదావరిఖని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ నరేష్ అరికాల ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని ప్రతి గ్రామంలో 100 ఖాతాలకు పైగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈఖాతాలో అమ్మాయిలు లేదా మహిళలు కనీసం వెయ్యి, గరిష్టంగా రూ. 2లక్షలతో ఈ అకౌంట్‌ను ప్రారంభించవచ్చునని తెలిపారు. ఈ డిపాజిట్లపై 7.5శాతం వడ్డీ ప్రతి త్రైమాసికానికి చక్ర వడ్డీతో దాదాపు 8శాతం వస్తుందని వివరించారు. ఒకసారి ఖాతా ప్రారంభించిన తరువాత 3 నెలల వరకు మళ్లీ తెరవరాదని, మొత్తంగా రెండు లక్షలు మించరాదని, ఒక సంవత్సరం తరువాత 40శాతం అమౌంట్‌ను విత్ డ్రా చేసుకోవచ్చని తెలిపారు. ఈ సువర్ణ అవకాశం ఇంకా కొన్ని రోజులు మాత్రమే అందుబాటులో ఉందని, మీ దగ్గరలోని పోస్టాఫీస్‌లో సంప్రదించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

మోత్కూరు ప్రభాతవార్త:

ప్రభుత్వం మొండి పట్టు వీడి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను చర్చలకు పిలిచి వారి సమస్యలు వెంటనే పరిష్కారించి సమ్మె విరమింప చెయ్యాలని జిల్లా పార్టీ పిలుపు మేరకు గురువారం సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జేపీఎస్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మోత్కూరు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి రామ్‌రెడ్డి ప్రభాకర్‌రెడ్డి(సీనియర్ జూనియర్ అసిస్టెంట్లు)కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం ఇచ్చిన




నోటిఫికేషన్ ప్రకారం ప్రొబేషన్ ముగిచినందున రెగ్యులర్ చేసి, జీఓ విడుదల చెయ్యాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గడిచిన నాలుగేండ్ల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్‌గా గుర్తించాలని, ప్రస్తుతం పనిచేస్తున్న, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జెపిఎస్‌లుగా ప్రమోట్ చెయ్యాలని, అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని, ముఖ్యమంత్రి వారి సమస్యల పరిష్కారంలో జాప్యం చేయడం తగదని, వెంటనే వారి సమస్యలు పరిష్కరించి, సమ్మె విరమింప చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు దడిపల్లి ప్రభాకర్, వెండి యాదగిరి, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు, కొంపల్లి గంగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ అభివృద్ధికై నిరంతర కృషి : ఎమ్మెల్యే కూసుకుంట్ల

సంస్థాన్‌నారాయణపురం, మే 10 ప్రభాతవార్త

రాచకొండ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రతే ్యక ప్రణాళికతో ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాచకొండ గ్రామంలో రూ.25 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆయన గురువారం ప్రారంభించారు. రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, కడీలబావితండాలో రూ.25 లోలతో సిసి రోడ్లు, డ్రైనేజి పనులు, తుంబావితండాలో రూ.25 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజి, వెంకంబావితండాలో రూ.25 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజి, 20 లక్షలతో పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. అదే విధంగా రాచకొండలోని మహా శివాలయ అభివృద్ధి పనులను ఆయన సందర్శించి పరిశీలించారు. తుంబావితండాలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు



కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. గిరిజ రైతులతో ముచ్చటించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత ్వం కొనుగోలు చేస్తుందన్నారు. అనంతరం మహాద్మాదాబాద్ గ్రామంలో సత్యనారాయణ స్వామి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఎంపిటిసి శివరాత్రి కవిత సాగర్, సర్పంచులు, యాదవరెడ్డి, పానుగోతు పాండురంగా నాయక్, పిఆర్ డిఇ, ఎంపిడిఓ రాములు, ఉప సర్పంచులు కరంటోతు విజయలక్ష్మి భాస్కర్, ఎంపిటిసిలు, ఎఎంసి డైరెక్టర్ మన్నె ఇంద్రసేనారెడ్డి, పల్లె గోవర్ధన్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తుల లోమ్మయ్య, పద్మశాలి యువజన సంఘం నాయకులు సింగం కృష్ణ తదితరులున్నారు.

# సగర సంఘం ఆధ్వర్యంలో హెల్త్ కార్డు సభ్యులకు ఉచిత వైద్య శిబిరం

సంస్థాన్‌నారాయణపురం, మే 10 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం సగర సంఘం కార్యాలయం వద్ద లేబర్ హెల్త్ కార్డు సభ్యులకు ఉచిత హెల్త్ క్యాంపు గురువారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం, ఎంప్లాయిమెంట్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు లేబర్ కార్డు అందుకున్న ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం



నాయకులు రాసాల వెంకటేశం, డా॥గణేస్, సురేందర్, భూహేష్, సగర సంఘం నాయకులు గొల్లూరి సత్యనారాయణ, గొల్లూరి చంద్రయ్య, సగర యువజన నాయకులు శివ, గొల్లూరి సాయి తదితరులున్నారు.

# గుడిగుట్టపై సత్యనారాయణ స్వామి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, మే 10 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం మహ్మదాబాద్ గ్రామంలోని గుడిగుట్టపై సత్యనారాయణ స్వామి విగ్రహా ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, సర్పంచు మల్లేపల్లి సునిత ప్రముఖ్‌రెడ్డి, ఉప సర్పంచు మాధురి సమరసింహారెడ్డి, గ్రామస్తులు తదితరులున్నారు.

# పడమటి సోమారంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

బీబీనగర్, మే 11 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు శిబిరాన్ని మండంలోని పడమటి సోమారం గ్రామంలో గురువారం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్బంగా కంటి వెలుగు శిబిరంలో కల్పించిన సౌకర్యాలు, పరీక్షల తీరును వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు తలబోయిన గణేష్ యాదవ్, వైద్యాధికారి డా॥యాదగిరి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు తదితరులున్నారు.



# పెళ్లి పందిరిలో సైతం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరసన

చౌటుప్పల్, మే 11 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో గురువారం పంతంగి గ్రామ జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న చింతల శ్రీకాంత్ వివాహం చౌటుప్పల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె ఉన్నందున కల్యాణ మండపంపై పెళ్లి కొడుకుతో సహా వివాహానికి హాజరైన సహచర జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో కలిసి ప్లే కార్డులను పట్టుకుని నిరసన తెలుపడం విశేషం.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిల్యానాయక్

దేవరకొండ,11మే,ప్రభాతవార్త:



మండలంలోని శక్రు తండాకు చెందిన నూతన వధూవరులు నీలా అనిల్ వివాహ వేడుకలకు గురువారం ముఖ్య అతిథిగా టిపిసిసి మెంబర్ , దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ బిల్యానాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడ ఉన్న అభిమానులను ఆప్యాయంగా పలకరించి కాసేపు ముచ్చటించారు. ఆయన వెంట హరినాయక్,అంకురి మల్లేష్, దేవా, చిన్న, రమేష్, జైపాల్ నాయక్ , నాగార్జున నాయక్, సీతా నాయక్ తదితరులు ఉన్నారు.

## మహిళా వివోఏల పట్ల అసభ్యంగా ప్రవర్తించే సిసిలు, ఏపిఎంలను సస్పెండ్ చేయాలి

దేవరకొండ,11మే,ప్రభాతవార్త:

గ్రామ సంఘాలలో శాంతియుతంగా పనిచేస్తున్న మహిళ ఐకెపి వివోఏల పట్ల అసభ్యంగా ప్రవర్తించే సిసిలు, ఎపిఎంలపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారిని సస్పెండ్ చేయాలని వివోఏల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కేతావత్ శరత్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న గ్రామ సంఘం వివోఏలు ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సమ్మెలో ఉన్నారు. సిసిలు, ఎపిఎంలు వివోఏలపై ఒత్తిడి తెస్తూ గ్రామ సంఘాల బుక్కులు ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేయడం సరైందికాదని హెచ్చరించారు. మహిళలపై మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని అన్నారు.

# నియోజకవర్గ పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమావేశం

హుజూర్‌నగర్‌రూరల్ మే 11 ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్‌డివో కార్యాలయంలో నియోజకవర్గస్థాయి పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతివారం ఎలక్షన్ కమీషన్ అందించే సమాచారాన్ని ఎప్పటికపుడు తెలియజేస్తున్నారు.ఎలక్షన్ కమీషన్ ఒకే ఇంటినెంబర్‌పై 6గురు కంటే ఎక్కువగా ఉన్న ఓటర్ల జాబితా ఇచ్చారు. ఆ జాబితాను బిఎల్‌వోలకు అందించారు. వారు అట్టి జాబితాపై ఇంటింటికి తిరిగి ఆ జాబితాలోని ఇంటినెంబర్‌పైన ఓటర్లు నివాసం ఉన్నారా లేదా అని పరిశీలన చేసి నివేదిక సమర్పించడం జరుగుతుందన్నారు. సొంత ఇంటివారు ఇంటినెంబర్ తప్పుగా నమోదు అయితే ఫారమ్ -8 ద్వారా సవరణ చేయిస్తామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏ జెంట్లను నియామకం చేయాలని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(డిఏవో),తహసిల్దార్ వజ్రాల జయశ్రీ, సీనియర్ అసిస్టెంట్ ఎలక్షన్, కంప్యూటర్ ఆపరేటర్, రాజకీయ పార్టీల ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.

# విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి : సిఐటియు

**తిప్పర్తి, మే 11, ప్రభాతవార్త:** ఐకెపి విఓఏల సమస్యలను పరిష్కరించాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని విఓఏల మండల అధ్యక్ష కార్యదర్శులు ఎలుక కోటిరెడ్డి లెంకల వసంత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలోని మండల సమాఖ్య ఆఫీసు ముందు విఓఏ 25వ రోజులో భాగంగా విఓఏల సమ్మెలో భాగంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఐకెపి విఓఏల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న సమ్మెకు పూర్తిగా మద్దతు తెలియజేయటం జరిగింది. వెంటనే విఓఏల సమస్యలను పరిష్కరించాలని ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని విఓఏలను సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి యూనియన్లతో చర్చలు జరిపి వారి డిమాండ్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విఓఏ జిల్లా నాయకురాలు



మంత్రాల మంగమ్మ సైదయ్య సామ్రాజ్యం రుమాన సువర్ణ, రమణ, సంధ్య, సైదులు, స్రవంతి, అశ్విని, అనిత, అన్నపూర్ణ, విజయపార్వతి, వసుమతి లక్ష్మి, నాగమ్మ, రేణుక, పరశురాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పాం సాగుతోనే రైతుల ఆర్థికాభివృద్ధి

**మోత్కూరు ప్రభాతవార్త:** మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో రైతు ఒర్సు నర్సింహ



వ్యవసాయ క్షేత్రంలో 15 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటి వేయటానికి గురువారం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగుతోనే రైతుల ఆర్థిక అభివృద్ధి సాధ్యం కాబటి జిల్లాలోని రైతులు ఆయిల్ సాగువైపు రావాలన్నారు. వచ్చే నెల జూన్ నుండి ఆయిల్ పామ్ మొక్కలు నాటుకోవడానికి అనువైన సమయం కాబట్టి రైతులు డ్రిప్ సర్వేలు చేయించుకోవాలన్నారు. ఆయిల్ పామ్ మొక్కలను నాటుకున్న తరువాత అంతర్ పంటలు పత్తి, కంది ఇతర మెట్ట పంటలు పండించుకునే అవకాశం ఉంటుంది. రైతులు ముందుగానే డ్రిప్, మొక్కలకు డిడిలు కట్టి సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, బత్తిని హనుమంతు, సర్పంచ్ బత్తిని తిరుమలేష్, ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ అవగాహన కార్యక్రమంపై పోస్టర్ విడుదల

**మందిమర్రి, ప్రభాతవార్త:** జూన్ 5న జరిగే పంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణం మద అవగాహన కల్పించాలని మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పిలుపుమేరకు స్టేట్ గర్నమెంట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి రంజిత్ కుమార్, ఎస్ఓటు జియం రాజశేశ్వర్‌రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పర్యావరణ జీవన విధానం కొరకు విద్యుత్ నీరు పొదుపు చేయాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, పర్యావరణానికి అనుగుణంగా ఉండే పద్ధతులు వాడాలని, శుభ్రత పాటించాలని, ఆరోగ్య చర్యలు తీసుకోవాలని, ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలు తగ్గించేలా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిజామాబాద్ రీజన్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి ఎం.రవీందర్, ఏరియా



పర్యావరణ అధికారి పి.ప్రభాకర్, ఎస్టేట్ అధికారి కుమారస్వామి, సీనియర్ ఐటి ప్రొగ్రామర్ కె.రవి, పర్యావరణ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 16,17 తేదీలలో మండల స్థాయి సీఎం కప్ 2023

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:** సీఎం కప్ 2023 సంవత్సరానికి సంబంధించి మండల స్థాయిలో ఈనెల



16 నుండి 17 వరకు క్రీడలు మండల పరిధిలోని 15 నుండి 36 సంవత్సరముల వయసు కలిగిన యువతీ, యువకులకు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు నందు నిర్వహించబడునని ఆత్మకూరు(ఎం) ఎంపీడీఓ తెలిపారు. ఈ పోటీలకు సంబంధించి మండల కమిటీ చైర్మన్, మండల పరిషత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు మండల పరిషత్ కార్యాలయం ఆత్మకూరు నందు ముందస్తు ఏర్పాట్లపై సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీఓ బి.యాదగిరి, ఎంపీఓ జె.పద్మావతి, ఎస్ఐ నాగరాజు, ఆర్ఐ సిహెచ్.యాదగిరి, పీడీ డి.ఇందిరాప్రియ, పీఈటీ ఎస్.మల్లేశం, ఏ.స్వప్నలు హాజరయ్యారు. ఈ క్రీడలలో పాల్గొనుటకు ఆసక్తి కలిగిన యువత 15న ఉదయం 11 గంటలలోపు పీఈటీ ఎస్.మల్లేశం, పీడీ డి.ఇందిరాప్రియలకు లేదా మండల పరిషత్ కార్యాలయం ఆత్మకూరుకు టీం ఎంట్రీలు పంపిచగలరని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించిన కలెక్టర్

**నకిరేకల్, మే 11, ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నల్లగొండ మండలం చిన్న సూరారం, నకిరేకల్ మండలం తాటికల్ కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ళ తీరును, చెల్లింపులు గురించి కలెక్టర్ రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంకు వచ్చిన ధాన్యంను లారీలు, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి మిల్లులకు తరలించాలని అన్నారు. ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు కూడా అవసరమైన లారీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మిల్లులకు వచ్చిన ధాన్యం మిల్లర్లు హమాలీలను పెంచి త్వరగా దిగుమతి చేసుకొని లారీలను పంపించాలని కలెక్టర్ అధికారులకు మిల్లర్‌లకు సూచించారు. జిల్లా కలెక్టర్



వెంట డి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల డి.యం. నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి బిజెపి ఖాయం

**హాజీపూర్, ప్రభాతవార్త**



వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ వివేక్ వెంకట్ స్వామి అన్నారు. గురువారం హాజీపూర్ మండలంలోని ర్యాలీ గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బిజెపి జెండా గద్దెను ఆయన ప్రారంభించి, జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో

**నార్కట్‌పల్లి, మే 11 ప్రభాతవార్త:** నార్కట్‌పల్లి మండలం మరియు చుట్టుప్రక్కల పల్లె ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య చొరవతో మండల కేంద్రంలో ఈ సంవత్సరం నుండి ప్రారంభించనున్న ఇంటర్మీడియట్ కళాశాల ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రమావత్ దస్రునాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించనున్న ప్రభుత్వ జూనియర కళాశాల ఆవరణలో విలేకరులతో మాట్లాడారు.అత్యంత ప్రతిభ కలిగిన అనుభవజ్ఞులైన మేధావుల సారథ్యంలో అన్ని వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్య అందించాలనే లక్ష్యంతో అందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని పేర్కొన్నారు.ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కృషి ఫలితంగా మంజూరైన కళాశాల విద్యారు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నార్కట్‌పల్లి, కట్టంగూరు, చిట్యాల మండలాల విద్యార్థులు వ్యవసాయాలకోర్చి దూర ప్రాంతాలకు వెళ్లి దుర్భరమైన స్థితి నుండి ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అందుబాటులో బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఇక్కడ ఏర్పాటు చేసే



కళాశాల ఉపయోగపడుతుందని అన్నారు.ప్రస్తుతం ఎంపిసి, బైపిసి, సిఈసి,హెచ్ఇసి విభాగాలతో పాటు బాలికల కోసం ఎంపిహెచ్‌డబ్ల్యు తో పాటు ఎంఎల్‌టి ఒకేషనల్ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేయనున్న కళాశాలలో విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు స్కాలర్‌షిప్ సౌకర్యం కూడా ఉంటుంది, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవలని ఆయన అన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్,స్థానిక అధ్యాపకులు నడింపల్లి వెంకటేశ్వర్లు, ఎన్ వెంకన్న తదితరులు ఉన్నారు.

# గంగ దేవమ్మ జాతరకు ముస్తాబైన కట్టంగూర్

## నూతన శోభను సంతరించుకున్న ఆలయం
## పెద్దఎత్తున తరలిరానున్న భక్తులు
## వారం రోజుల పాటు ఉత్సవాలు





కట్టంగూర్, మే 11 ప్రభాతవార్త

మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన గంగ దేవమ్మ ఆలయం ప్రారంభానికి ముస్తాబైంది. యాదవుల ఆరాధ్యదైవంగా భావించే గంగదేవమ్మ అమ్మవారి ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. వారం రోజులపాటు జరిగే గంగదేవమ్మ జాతరకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది రంగులను వేయడంతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ జాతరకు మండలం నుంచే కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి భక్తులు పెద్దఎత్తున తరలిరానున్నారు. భక్తకోటి కోర్కెలు తీర్చే కల్పవల్లి, కట్టంగూర్ గంగదేవమ్మ తల్లి జాతర ఈనెల 17వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరుగనుంది. ఎన్నో సంవత్సరాల క్రితం అమ్మవారి జాతరను నిర్వహించారు. తిరిగి చాలా రోజులకు గంగమ్మ జాతరను నిర్వహిస్తుండటంతో పెద్దఎత్తున భక్తులు తరలిరానున్నారు. గంగజాతర సంరంభం మొదలైంది. ఈ ఉత్సవాలు ఈనెల 9న విఘ్నేశ్వరపూజ, పుణ్యహవాచనము, నవగ్రహ ఆరాధన, దీక్షాధారణ, అంకురార్పణ, రక్షాబంధనం, యాగం ప్రారంభం కాగా, 10న విఘ్నేశ్వరహోమం, రుద్రహోమము, ఉద్వసదిహోసం, స్నపణం, ప్రదోషకా పూజను నిర్వహించారు. గురువారం రోజున జమాధి హోమం, దేవతా ప్రతిష్ట, పూర్ణాహుతి, బలిదానం కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అదేవిధంగా ఈనెల 14న గంగతెప్ప, 15వ తేదీన అమ్మవారికి బోనాలను సమర్పించడంతోపాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. తిరిగి ఈనెల 16న పొడువు, మాణ్యిమ్మ వేషం, ఆకుమంచమ్మ భోనం సమర్పించనున్నారు. ఈనెల 17వ తేదీన నెలవారంతో జాతర ముగియనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. గురువారం జరిగిన యాగంలో మాజీ జడ్పీటిసి సుంకరబోయిన న ర్స ిం హ్మా యాదవ్ దంపతులతోపాటు పలువురు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి యాగం నిర్వహించారు. పెద్దఎత్తున జరిగే ఈ గంగదేవమ్మ ఉత్సవాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గంగదేవమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



## మండల స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించిన మాంటిసోరి విద్యార్థులు







రాజాపేట ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముగ్గురు విద్యార్థులు ఎస్ఎస్‌సి 2022-23 విద్యా సంవత్సరంలో మండల స్థాయిలో రెండవ ర్యాంకు దక్కించుకున్నారు. పాఠశాల నుండి మొత్తం 34 మంది ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరు కాగా 14 మంది బాలికలలో పూర్తి విద్యార్థినిలు ఉత్తీర్ణులు అయ్యారు. 20 మంది బాలురు పరీక్షల హాజరుకాగా 13 మంది ఉత్తీర్ణులయ్యారు. కాగా మండలంలో మొత్తం 422 మంది విద్యార్థులు 15 పాఠశాలల నుండి హాజరుకాగా ద్వితీయ స్థానంలో మండల స్థాయిలో మాంటిసోరి పాఠశాలకు చెందిన ఏకంగా ముగ్గురు పెంట శ్రావణి, చలివేదుల అమృత హాసిని, ఏక్కలదేవి భువనేష్ బట్‌లు 9.7 జీపీఏ సాధించి రెండవ ర్యాంకు పొందారు. ఉత్తమ ర్యాంకు సాధించిన ముగ్గురు విద్యార్థులను పలువురు అభినందించారు.

## మున్నూరు కాపు సత్రం అభివృద్ధికి సహకరించాలి

మఠంపల్లి మే 11 ప్రభాతవార్త

మండలంలోని మట్టపల్లి లక్ష్మినరసింహాస్వామి ప్రాంగణంలో నిర్వహిస్తున్న మున్నూరు కాపుసంఘం అన్నదాన సత్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని నిత్యాన్నదాన సత్రకమిటీ కన్వీనర్ తోట వెంకయ్యనాయుడు, మున్నూరు కాపుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవుల రంగారావు, రాష్ట్ర కార్యదర్శి కోలా నాగేశ్వరరావులు అన్నారు. గురువారం మట్టపల్లి అన్నదానసత్రంలో సంఘం సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్ర నిర్మాణంలో మిగిలిపోయిన పనులు పూర్తిచేసేందుకు దాతలు సహకరించాలని కోరారు. స్వామివారి కళ్యాణబ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదానానికి సహకరించిన దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీసభ్యులు పసుపులేటి ఆదినారాయణ, తుమ్మల నారాయణ, ధవణం నాగేశ్వరరావు, కంబాల రామయ్య, వెంకటేశ్వర్లు, ఆర్. విజయశ్రీ, కాశయ్య, పొట్ట జగన్‌మోహన్‌రావు, కామిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులుపాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన ప్రజాసేవ సమితి సభ్యులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ఐ సుధాకర్‌రెడ్డిని ప్రజాసేవా సమితి సభ్యులు గురువారం సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు, పోతరాజు శేఖర్, మాటూరి వెంకటేశం, దొడ్డి సత్యం, ఎండి.హుస్సేన్, భీమగాని మధు, సొల్లేటి స్వామి, ఎండి.బల్లాల పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి 11 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ కోరారు. గురువారం మండల పరిధిలోని వేల్పుచర్ల గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బొడ్డు భద్రమ్మ రామలింగయ్య, సర్పంచ్ కరుణాకర్, ఉప సర్పంచ్ మల్యాల రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ నరేష్, డాక్టర్ మణిరత్నం, సిహెచ్‌ఓ చరణ్ నాయక్, ఆప్టో మెట్రిషియన్ వేణు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

అర్వపల్లి 11 ప్రభాతవార్త

ఆకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నం సంతోష్ కోరారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని, ఐకెపి సెంటర్లలో పోసిన ధాన్యాన్ని వెంటనే కొనాలని కోరారు. ఐకెపి సెంటర్లలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఐకెపి సెంటర్‌లో జరిగే అక్రమాలపై కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందని ఒక ప్రకటనలో తెలిపారు.

## గుండు నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిటిసి

నాగారం 11 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన గుండు నరేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం వర్ధమానుకోట ఎంపిటిసి-2 వడ్డే పరశురాములు గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10,000 ఆర్థికసాయం అందజేసి మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి, ఉప సర్పంచ్ ఈదుల కిరణ్‌కుమార్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బండగోర్ల ఎల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు ఈదుల అరుణ్‌కుమార్, గుండు శ్రీను, యాదగిరి, రాంమూర్తి, జలందర్, నర్సయ్య, లింగమల్లు, మల్లయ్య, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడిలో అన్నదాన కార్యక్రమం

తిరుమలగిరి 11 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని తిరుమలహిల్స్‌లోని సాయిబాబా గుడిలో ఇమ్మడి సోమనర్సయ్య ఉమారాణి పెళ్లిరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, మంద పద్మారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గులాబి జెండాతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు

చింతపల్లి,11మే,(ప్రభాతవార్త):

?అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని,కార్యకర్తలే పార్టీకి బలం, బలగం అని , గులాబి జెండాతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలం చాకలి శేరిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పగడాల యాదయ్య,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పగడాల సైదులు, వార్డు సభ్యులు శివ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పంగడాల జంగయ్య, వీరితో పాటు 30మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరినవారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గునెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్ రావు, తక్కళ్లపల్లి ఎంపిటిసి పొగాకు శ్రీశైలం, ఎస్సీసెల్ అధ్యక్షులు రమావత్ కొండల్‌నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల శ్రీను,యూత్ యూత్ అధ్యక్షుడు కేశగోని యాదయ్య ,బిఆర్ఎస్ నాయకులు బొలగోని మల్లయ్య, మాచర్ల శ్రీశైలం,మామిడి అంజయ్య, సిద్దగోని ఆంజనేయులు, కేశగోని యాదయ్య, కేశగోని రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రాములమ్మ మృతి పార్టీకి తీరనిలోటు

నూతనకల్ 11 (ప్రభాతవార్త



మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఏర్పుగొండ వెంకన్న భార్య ఏర్పుగొండ రాములమ్మ అనారోగ్యంతో మరణించడంతో గురువారం వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్యగౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బత్తుల విజయ్‌కుమార్, అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్, గ్రామ సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు పులుసు లింగమల్లయ్య, కార్యదర్శి బత్తుల సురేష్, బత్తుల గురవయ్య, పంతం కృష్ణయ్య, బత్తుల ఎల్లయ్య, బత్తుల రామచంద్రు, బత్తుల వెంకన్న, బొజ్జ వెంకటేష్, గాంధీ, బొజ్జ సైదులు, మల్లెపాక ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అన్‌స్టాపబుల్ కరాటే అండ్ జిమ్నాస్టిక్స్ అకాడమీ గ్రాండ్ ఓపెనింగ్

నల్లగొండ టౌన్, మే 11, (ప్రభాతవార్త):



నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు దారుల్ ఉలూమ్ మసీదు ఎదురుగా అన్‌స్టాపబుల్ కరాటే అండ్ జిమ్నాస్టిక్స్ అకాడమీ గ్రాండ్ ఓపెనింగ్ చేయడం జరిగింది. ఈ ఓపెనింగ్‌కు ముఖ్య అతిథిగా శేషాద్రినిరెడ్డి (ఐపిఎస్ ఏఎస్పీ) విచ్చేయడం జరిగింది. జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా షోటోకాన్ స్టైల్ వారి ఆధ్వర్యంలో గురువారం నల్లగొండలో ఓపెనింగ్ చేయడం జరిగింది. అలాగే నల్లగొండ ఎమ్మార్వో నాగార్జునరెడ్డి, భవిత ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ వెంకటరెడ్డి, జాన్స్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ జాన్, అలాగే వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి విచ్చేసినటువంటి మాస్టర్స్, సుదర్శన్ మాస్టర్, నర్సింహాచారి మాస్టర్, నగేష్‌మాస్టర్, నిఖిల్ మాస్టర్, సాగర్ మాస్టర్, వంశీ మాస్టర్, అఖిల్ మాస్టర్ అలాగే వివిధ ఇన్స్టిట్యూట్స్ నుండి విచ్చేసినటువంటి డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

నార్కట్‌పల్లి, మే 11 (ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 15 నుండి 17 వరకు నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో నిర్వహించనున్న మండల స్థాయి క్రీడా పోటీలు సిఎం కప్ -2023 పోటీలను విజయవంతం చేయాలని మండల క్రీడా పోటీల కమిటి చైర్మన్ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు.పోటీలలో భాగంగా కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ (100 మీ. పరుగు పందెం , షాట్ పుట్) ఆటలలో పోటీలు నిర్వహించడుతాయి కావున ఆసక్త గల 15 నుండి 36 సంవత్సరాల లోపు వయసుగల క్రీడాకారులు ఈ నెల 12 లోపు తమ పేర్లను గ్రామ పంచాయితీల వారీగా నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.మండల స్థాయిలో గెలిచిన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపబడునని తెలిపారు.అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు తమ తమ గ్రామాల నుండి క్రీడాకారులు పాల్గొనుటకు ప్రోత్సహించి క్రీడలు విజయవంతం చేయాలని కోరారు.మరిన్ని వివరాలకు జడ్పిహెచ్ ఎస్ నార్కట్‌పల్లి పిడి రామస్వామి 8328384255, జూనియర్ అసిస్టెంట్ ఎంపిడిఓ విజయ భాస్కర్ రెడ్డి 9966288539 లపై సంప్రదించాలని స్థానిక ఎంపిడిఓ ఒక ప్రకటనలో తెలిపారు.

## తహసిల్దార్ కార్యాలయానికి కూలర్ల బహూకరణ

అడ్డగూడూరు (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది వేసవి కాలం కావడంతో కార్యాలయంలో ఇబ్బందికి గురవుతున్నామని, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్ దృష్టికి తీసుకురాగానే వెంటనే 2 కూలర్లు తహసిల్దార్ కార్యాలయం సిబ్బందికి గురువారం తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ అందజేశారు. రెవెన్యూ ఉద్యోగులు, ప్రజల సౌకర్యార్థం కోసం తహసిల్దార్ కార్యాలయంలో వేసవి తాపానికి గురికాకుండా ప్రజల కోసం పనిచేయడానికి వారు కోరిన సహాయాన్ని నెరవేర్చడంతో ఆనందం వ్యక్తం చేశారని శ్రీకాంత్ రాజు తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా ఆరాధ్య ఫౌండేషన్ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తుందని ఆపద సమయంలో ఎందరినో అక్కున చేర్చుకున్నదని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో సిఎం టోర్నీ

గుండాల (ప్రభాతవార్త):



మండలంలో సిఎం కప్ 2023 టోర్నీ క్రీడల నిర్వహణ కొరకు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయములో ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్‌బాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గురించి చర్చించనైనది. ఈనెల 16, 17 తేదీలలో మండల స్థాయిలో సిఎం కప్ క్రీడలు స్థానిక గుండాల జడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి గార్లపాటి శ్రీనివాసులు, గుండాల ఎంపిటీసీ కంచాల సుశీల, తహసిల్దార్ తరఫున మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు తరపున హెడ్ కానిస్టేబుల్ ఎం.గురవయ్య, పిఈటీలు ఏ.నర్సిరెడ్డి, జి.అమరేందర్, పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో బీర్ల ఫౌండేషన్ సాయం

రాజాపేట (ప్రభాతవార్త):



ఇటీవల రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో చెడిదీపు పురుషోత్తం ఆర్ఎంపి అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబానికి ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ తరపున 50 కిలోల బియ్యం గురువారం ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరపాండు రంగం, బాలదేరాజ వీరయ్య, పటేల్ యాదగిరి, పులి సత్తయ్య, యువ నాయకులు నరేష్ యాదవ్, గ్రామ శాఖ కాసుల భాను తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలి

రాజాపేట (ప్రభాతవార్త):



జాల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. సమీప గ్రామాల రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు అందిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకొని గిట్టుబాటు ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## సిరిచందనను సత్కరించిన ట్యూషన్ మాస్టర్ రమేష్

రాజాపేట (ప్రభాతవార్త):



ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో 9.8 జీపీఏ సాధించి రాజాపేట మండల టాపర్‌గా నిలిచిన రఘునాథపురం విద్యార్థిని మచ్చ సిరి చందనను బుధవారం ట్యూషన్ మాస్టార్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా కార్యవాహ, ఎస్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కమటం రమేష్ అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఐఐటీ, మెడ, పాలిటెక్నిక్, టీఎస్ఆర్‌జేసీలలెఓ మంచి ర్యాంకులు సాధించి రఘునాథపురం గ్రామానికి వన్నెతెస్తున్నారన్నారు. 9.8 జీపీఏ రావడానికి సహకరించిన ఉపాధ్యాయ మిత్రులకి సిరి చందన తల్లిదండ్రులకి ధన్యవాదాలు తెలియజేశారు.

## మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు

నార్కట్‌పల్లి, మే 11 ప్రభాతవార్త



మండలంలోని నక్కలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను బండ అమృతారెడ్డి గురువారం అభినందించారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి సారి పదవ తరగతిలో ఉన్న ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహకం రూ.20 వేల రూపాయల నగదును పాఠశాల ప్రారంభమయ్యాక అందిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి కనుకు అంజయ్య, బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి భాషపాక రవి కుమార్, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బియ్యంకు ప్రత్యామ్నాయాలను అందించాలి

నార్కట్‌పల్లి, మే 11 ప్రభాతవార్త



మారుతున్న జీవన విధానం, పెరుగుతున్న రుగ్మతల దృష్ట్యా నిత్యావసర సరుకుల పంపిణీ లలో భాగంగా రేషన్ షాపులలో బియ్యంకు బదులుగా దొడ్డు రవ్వ, బ్రౌన్ రైస్‌ను అందజేసి ప్రజలకు మెరుగైన ఆరోగ్య అలవాట్ల పట్ల అవగాహన కల్పించాలని తెలంగాణ జాగృతి నియోజకవర్గ ఇంచార్జ్ డా॥టి.జి.లింగం గౌడ్ ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. బియ్యం కన్నా ఆరోగ్యానికి ఎన్నో రెట్లు మేలు కలిగించే దొడ్డు రవ్వ, బ్రౌన్‌రైస్‌లతో చెక్కెర వ్యాధి బారిన పడిన వారు ఆస్పత్రులకు దూరంగా ఉండేందుకు దోహదపడాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

చండూరు,11మే,ప్రభాతవార్త:



మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కాసాల వెంకట్‌రెడ్డి,కరుణ దంపతుల కుమారుని వివాహానికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరగోని వెంకన్న,యువత విభాగం మండల అధ్యక్షుడు బుజ్జిని అనిల్‌రావు, బొడ్డు సతీష్, బోయపల్లి శేఖర్, లింగారెడ్డి, సోము కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 15నుండి సిఎం కప్ మండలస్థాయి క్రీడలు

చండూరు,11మే,ప్రభాతవార్త:

ఈ నెల 15నుండి 17వరకు సిఎం కప్ మండల స్థాయి ఆటల పోటీలు చండూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు నిర్వహించబడతాయని ఎంపిడివో యాకూబ్ నాయక్ తెలిపారు. గురువారం క్రీడా పోటీల నిర్వహణపై ఎంపిపి పల్లె కళ్యాణి అధ్యక్షతన మండల కమిటి సమావేశం నిర్వహించారు. ఈ పోటీలు ఎంపిపి అధ్యక్షతన నిర్వహించబతాయని , మెంబర్‌గా ఎంపిటిసి కర్నాటి వెంకటేశం,కన్వీనర్‌గా ఎంపిడివో యాకూబ్ నాయక్ , మెంబర్‌లుగా తహసీల్దార్ అర్చన, ఎంఈవో గురువారావు, ఎస్ఐ ఎ.నవీన్ కుమార్ , మున్సిపల్ కమీషనర్ ఎండి.మొయినొద్దిన్, పిఇటి సైదయ్య ఉంటారని తెలిపారు. ఎంపిడివో మాట్లాడుతూ 15నుండి నిర్వహించే మండల స్థాయి క్రీడలలో ప్రతి గ్రామ పంచాయితీనుండి 15నుండి 36 సంవత్సరాల వయసు కలిగినవారు అర్హులని అన్నారు. కబడ్డి,కోకో, 100,400మీటర్స్ లాంగ్‌జంప్, షాట్‌పుట్, వాలీబాల్, ఫుట్‌బాల్ ఆటల పోటీలు ఉంటాయని తెలిపారు. ఆసక్తిగల వారు శనివారం సాయంత్రం 5గంటలలోగా వారి పేర్లు మండల ప్రజా పరిషత్



కార్యాలయంలో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటి తహసీల్దార్ బి.వరప్రసాద్, మున్సిపల్ కమీషనర్ మొయినొద్దిన్, పిడి నాగరాజు , పిఇటిలు పాల్గొన్నారు.

## నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన టిఎమ్మార్పిఎస్ నాయకుడు

దేవరకొండ,11మే,ప్రభాతవార్త:



నూతనంగా విధుల్లో చేరిన దేవరకొండ సిఐ శంకర్ గౌడ్‌ను టి ఎమ్మార్పిఎస్ చందంపేట మండల అధ్యక్షుడు అందుకుల సైదులు మాదిగ గురువారం మర్యాదపూర్వకంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలకు రక్షణగా ఉండి వారి సమస్యలు వెంటనే పరిష్కరించి, వారిపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని ఈ సందర్భంగా సైదులు సిఐని కోరారు. ఆయన వెంట పోలేపల్లి మాజి సర్పంచ్ సల్వాది పెద్దులు ఉన్నారు.

## లక్ష్మినరసింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి, ఎమ్మెల్యే


నాగారం 11 ప్రభాతవార్త



నాగారం మండలం వర్ధమానుకోట గ్రామ సీనియర్ నాయకులు పాటి లక్ష్మినరసింహారెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మెన్ సోమ భరత్‌కుమార్, తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ యరాల రాంరెడ్డి, కూరం వెంకన్న, బోయిని లింగమల్లు, అంజయ్య, రాంమూర్తి, చిత్తలూరు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయి సన్నిధి 16వ వార్షికోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

చింతపల్లి,11మే,ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలో వెలిసి మరో శిరిడిగా పిలవబడుతున్న చింతపల్లి శ్రీసాయి వెలసి 16సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గురువారం సాయి సన్నిధిలో వార్షికోత్సవ కరపత్రాలను ఆలయ కమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 20నుండి 22 వరకు వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రీసాయి సన్నిధిలో జరుగుతున్న నిత్య సేవలతో పాటు ప్రత్యేక పూజలు, వివిద కార్యక్రమాలు నిర్వహించబడతాయిని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆ సాయినాధుని దివ్యలీలా గాధలను వింటే భాగ్యవంతులము అవుతామని అన్నారు. ఈ వార్షికోత్సవాలు అద్వితీయంగా చండీ ఉపాసకులు బ్రహ్మశ్రీ కొడగండ్ల శ్రీరామశరణ్ శర్మ ఆధ్వర్యంలో శైవాగమ ప్రతిష్టాచార్య బ్రహ్మశ్రీ శానగొండ శివరకిణ్ శర్మ బ్రహ్మత్వంలో త్రయాహ్నిక దీక్షతో శాస్త్రీయంగా 3రోజులు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

## ముగిసిన బొడ్రాయి పంచమ వార్షికోత్సవ వేడుకలు

చింతపల్లి,11మే,ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలో బొడ్రాయి(నాభిశిల)పంచమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. కన్నుల పండుగగా నిర్వహించిన ఈ వేడుకలకు భక్తులు వేలాదిగా తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి గ్రామంలో ఇంటింటికీ నిత్యవసర సరుకులు పంపిణి చేశారు. గురువారం పంచామృత, ఫలోధక,శుద్ధోక, అభిషేకములు, నమక,చమక పంచసూక్త విధాన అభిషేకాలు ,పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు బొడ్రాయికి బోనాలు సమర్పించారు. గ్రామంలో ఒక్కసారి బొడ్రాయి పండుగ నిర్వహించినట్లైతై 3 సంవత్సరాలు గ్రామానికి ఆయుష్షు వస్తుందని అన్నారు. గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో ,పాడి పంటలతో ఉండాలంటే గ్రామంలో బొడ్రాయిని తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

**- పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్**
**- కాంగ్రెస్‌లో పలువురి చేరిక**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఎన్టీపీసీలోని ఒక ప్రైవేట్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి.రషీద్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమానికి ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.ఆసిఫ్ పాషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు అనుబంధ రామగుండం ఏరియా మోటార్ వర్కర్స్ యూనియన్ సభ్యులు, డ్రైవర్లు, క్లీనర్లు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రనక, పగలనక ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వందల, వేల కిలోమీటర్లు అనేక ప్రాంతాలు తిరుగుతూ విధులు నిర్వహించి డ్రైవర్లు, క్లీనర్లు ఎదుర్కొనే అనేక సమస్యలు తనకు తెలుసునని, సమస్యల సాధన కోసం గత 30 సంవత్సరాలుగా పని చేస్తున్న తాను రాబోయే రోజుల్లో కూడా ఇదే విధంగా పని చేస్తానని, మీ అందరి ఆశీర్వాదంతో, సహకారంతో ఈ నియోజక వర్గం నుంచి చట్ట సభల్లో అడుగు పెట్టే అవకాశం మరెంతో దూరంలో లేదని, ఆశయ సాధన కోసం మీరంతా కూడా పని చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ఎండ.ఇసలీం, పీనాస్, రమణ, డేవిడ్, మృత్యుంజ, మోసిన్, అఖిల్, సుమారు 100 మంది డ్రైవర్లు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు పెండ్యాల మహేష్, మరీదు మురళీక్రిష్ణ గౌడ్, ముచ్చకుర్తి రమేష్, యుగేంధర్, మహమ్మద్ గౌస్, ఉప్పుల సురేష్, ఇందారపు సాయి, సుదామల్ల జయక్రిష్ణ, మనీ, ఈదునూరి నావి నర్సయ్య తదితరులున్నారు.

# పలు వివాహాలకు ఆర్థిక సహాయం అందించిన బొద్దుల

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన గాజుల రమేష్ కూతురు పూజిత వివాహానికి, ఓదెల మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన నాగుల మల్యాల శంకరయ్య కూతురు హేమలత వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని స్థానిక కెసిఆర్ సేవా దళం నాయకులు కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండలం జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా, వెంటనే స్పందించి



కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు, సేవా దళం నాయకుల ద్వారా సహాయాన్ని గురువారం అందజేశారు. అడుగగానే స్పందించి సహాయం అందించిన జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవా దళం యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయి నాథ్, కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు షేక్ షకీల్, మహ్మద్ రఫీ, జిల్లా నాయకులు జెట్టి సతీష్, దండె రఘు, బింగి రాజు, అమరగాని శ్రీనివాస్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన చేసి... రహదారికి మరమ్మతులు

చందుర్తి, ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి ఇందిరాచౌక్ వరకు ప్రధాన రహదారికి డివైడర్ ఏర్పాటు చేయగా రోడ్డుకు ఇరువైపులా పూర్తిగా దెబ్బతిన్న రోడ్డును గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులు భిక్షాటన చేసి గుంతలను మొరంతో పూడ్చారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు దత్తత తీసుకున్న గ్రామాన్ని గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి చేయకుండా కేవలం ఊకదంపుడు ఉపన్యాసాలతో రుద్రంగి మండల ప్రజలను మోసం చేస్తున్నారని డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి అన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం నిర్మించినటువంటి డివైడర్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ లేకుండా ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా కేవలం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యేకు కనువిప్పు కలిగి ఈ ఎన్నికల నేపథ్యంలోనైనా



రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సామ మోహన్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌శాఖ అధ్యక్షులు తర్రె మనోహర్, కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, తర్రె లింగం, కటూనకరి దాసు, పరంధాములు, అభిలాష్, మనోజ్, పల్లి గంగాధర్, గండి నారాయణ, యాదగిరి, మధు, అక్కనపల్లి శ్రీనివాస్, పుట్టుకపు మహిపాల్‌రెడ్డి, దువ్వాక గంగాధర్, ఆకుల గగన్, దిలీప్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ సెంటర్లు పరిశుభ్రత పాటించాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మున్సిపల్ పరిధిలోని చికెన్ సెంటర్లను నిర్వహకులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్ అన్నారు. పట్టణంలోని పలు చికెన్ సెంటర్‌లను మున్సిపల్ కమీషనర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పుసాల రోడ్డులోని గౌస్ చికెన్ సెంటర్ వద్ద నిలువ ఉంచి



చికెన్ వ్యర్థాలను వెంటనే తొలగించాలని, దుర్గంధం రాకుండా షాప్ యాజమానులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇష్టానుసారంగా వ్యర్థాలను రోడ్లపై పారవేయడం చేస్తే జరిమానాలు విధిస్తామని అన్నారు. గౌస్ చికెణ్ సెంటర్ వద్ద తీవ్రమైన దుర్గంధం వెదజల్లడం అధిక మొత్తంలోవ్యర్థాలు నిలువ ఉంచినందుకు షాప్‌ను సీజ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది శ్రావణ్ తదితరులున్నారు.

# వేల్పుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లాకు చెందిన ఎన్ఐఆర్ దంపతులు వేల్పుల వీణా శ్రీకుమార్ కుమార్తె శ్రీధ్రితి ఏడవ జన్మదినం సందర్భంగా స్ఫూర్తి మానసిక వికలాంగులకు వేల్పుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిత్యవసర సరుకులు, బియ్యం, పప్పు, నూనె, రవ్వ, అటుకులు తదితర సామాగ్రి అందించారు. ఫౌండేషన్ సభ్యులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వేల్పుల రమేష్, రాజు, మేకల సతీష్, పడాల శ్రీను, అభినవ్ తదితరులున్నారు.

# శ్రీనిక పిల్లల ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నియంత్రణపై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలో ఉన్న శ్రీనిక పిల్లల ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించామని పెద్దపల్లి స్టేషన అగ్ని మాపక అధికారి దేవనంది శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం పెద్దపల్లిలోని కమాన్ రోడ్డు వద్ద ఉన్న శ్రీనిక పిల్లల ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేసిన జాగ్రత్తలను పరిశీలించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరికరాలు, నిబంధనల మేరకు అందుబాటులో ఉంచుకోవాలని, అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించాల్సిన తీరుపై సిబ్బందికి అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి స్టేషన్ అదనపు ప్రధాన అగ్ని మాపకుడు ఎండి.సిరాజోద్దీన్, వాహన చోధకుడు



జి.శ్రీనివాస్, అగ్నిమాపకులు బి.శ్రావణ్ కుమార్, పి.నరేందర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ I ఏరియాను సందర్శించిన చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ అధికారి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాను చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ అధికారి బి.హనుమంత రావు గురువారం సందర్శించారు. ముందుగా మేడిపల్లి ఓపెన్ కాస్ట్‌ను పరిశీలించారు. ఇందులో భాగంగా బేస్ వర్క్‌షాప్, సర్ఫేస్, క్యాంటీన్ బంకర్ ఏరియాలో పరిశీలించి, అక్కడున్న ఓల్డ్ కేబుల్స్, స్క్రాప్‌ను తొందరగా తీసివేసే విధంగా చేయాలని ఆదేశించారు. సింగరేణి ఆస్తులను, స్థలాలను కాపాడాలని, ఎవరైనా సింగరేణి స్థలాలను కబ్జా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మేడిపల్లి మెనేజర్ మల్లికార్జున్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ జె.ఉమేష్, చందా శ్రీనివాస్ తదితరులున్నారు.

# రెస్క్యూ స్టేషన్‌ను సందర్శించిన డిఎంఎస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని రెస్క్యూ స్టేషన్‌ను బెంగళూర్ రీజియన్ డిఎంఎస్ ఐ.సత్యనారాయణ గురువారం సందర్శిం చారు. ఈ మధ్య ఎమర్జెన్సీలో యాక్టీవ్‌గా పార్టిసిపేట్ చేసిన సింగరేణి రెస్క్యూ టీమ్స్‌ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రెస్క్యూ అధికారులు డిఎంఎస్ సత్యనారాయణకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ మాధవ రావు, ఇన్‌స్ట్రక్టర్స్ భాస్కర్ రెడ్డి, తిరుపతి, బ్రిగేడ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో ఘనంగా సామల సదాశివ మాస్టారు జయంతి

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :**





కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం మరియు తెలుగు సాహితి సదస్సు వారి ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ బస్టాండ్ ఎదురుగా గల కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహిత తెలంగాణకు చెందిన తెలుగు ఉర్దూ రచయిత, హిందుస్తానీ సంగీత పండితు, హిందుస్తాని సంగీతాన్ని తొలిసారిగా తెలుగు పాఠకలోకానికి పరిచయం చేసిన తొలి తెలుగు రచయిత పద్మశాలి ఆణిముత్యం డాక్టర్ సామల సదాశివ మాస్టర్ జయంతి వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పీవైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుతోపాటు పలువురు సామల సదాశివ మాస్టారు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సాహితి సదస్సు సభ్యులు, కవి పెండ్యాల కిషన్ శర్మ, కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం ప్రదాన కార్యదర్శి కొంగ సంతోష్‌కుమార్, గౌరవ అధ్యక్షులు కటుకం మధుకర్, బూర సమ్మయ్య, ఉపాధ్యాక్షులు పుట్ట దత్తాద్రి, పడాల రాజయ్య, పొట్లబత్తిని సదానందం, వంగని రవికుమార్, గౌరవ సలహాదారులు శంకరయ్య, వీరయ్య, సంయుక్త కార్యదర్శులు గంగాధర్, సదాశివ్, వెంకటేష్, వార్డు ఇంచార్జులు అశోక్, తిరుపతి, యువ కిరణాల కార్యదర్శులు సంతోష్, నరేష్, రాజేష్, నిఖిల్, ఉపాధ్యాయులు అవధూత చంద్రశేఖర్, మామిడాల తిరుపతయ్య, రాజ్‌కమలాకర్‌రెడ్డి, ఇస్తారి, పార్వతి రాజేశం, తదితరులు పాల్గొన్నారు.


# లోనవెల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సిర్పూర్ (టి), ప్రభాతవార్త :** సిర్పూర్ (టి) మండలంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో లోనవెల్లిలో వరి కొనుగోలు కేంద్రంను పీఏసీఎస్ చైర్మన్ మానేపల్లి బాపు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. రైతులు దళారులను నమ్మి మొసపోకుండా సొసైటి ఆధ్వర్యంలో ప్రారంభించిన రైతు కొనుగోలు కేంద్రం ఉపయోగించుకోవాలని సూచించారు. ఎంపిటిసి సోయల్ మాట్లాడుతూ అకాల వర్షాలకు ధాన్యం తేమ శాతం ఎక్కువ ఉన్నా కూడా రైతులకు నష్టపోకుండా చూడాలని తనిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన ధరకే కొనుగోలు చేయాలని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో (పీఏసీఎస్) చైర్మన్ మానేపల్లి బాపు, ఏఈఓ శ్రీనివాస్, సీఈఓ రాకేష్, ఎంపిటిసి తుకారం, సురేష్, రూప్‌లాల్, క్రామే విలాస్, మారుతి, పండరినాథ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ స్థాయిలో రాణించిన మోడల్ స్కూల్ విద్యార్థి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలకు చెందిన ఇంటర్మీడియెట్ విద్యార్థి రేకల తనిష్క్ అంతర్జాతీయ స్థాయి సాఫ్ట్ బేక్ బాల్ పోటీలో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించి స్వర్ణ పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ గురువారం తెలిపారు. భూటాన్‌లో జరుగుతున్న సౌత్ ఏషియా సాఫ్ట్‌బేస్ బాల్ చాంపియన్‌షిప్ (అంటర్ -17) పోటీల్లో బుధవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు



బంగ్లాదేశ్ జట్టుపై ఘన విజయం సాధించి బంగారు పతకం కైవసం చేసుకుందని తెలిపారు. తనిష్క్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి స్వర్ణ పతకం తోపాటు బెస్ట్ క్యాచర్ అవార్డ సొంత చేసుకున్నట్లు తెలిపారు. తనిష్క్ స్వగ్రామం తుంపెల్లి కాగ తండ్రి రేకల తిరుపతి ఆటో డ్రైవర్, తల్లి సునీత గృహిణి, తనిష్క్ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుండి చదువుతున్నట్లు తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థి అంతర్జాతీయ స్థాయిలో రాణించి స్వర్ణ పతకం సాధించి పాఠశాలతో పాటు జిల్లాకు గుర్తింపు తీసుకురావడం గర్వకారణం అని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా తనిష్క్‌ను ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీద్, వ్యాయామ ఉపాధ్యాయుడు బి. తిరుపతి, పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ ప్రేమ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# మహిళల భద్రత, సైబర్ క్రైమ్‌పై అవగాహన

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**




మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ పోలీస్ డిపార్ట్‌మెంట్ సహకారంతో మహిళల భద్రత, సైబర్ క్రైం, డ్రగ్స్, ర్యాగింగ్ నిరోధంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు డ్రగ్స్ మొదలగు చెడు వ్యసనాలకు సరికాకుండా తల్లిదండ్రుల కలలను నేరవేరాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ డిపార్ట్ మెంట్ నుండి విచ్చేసిన అధికారులు మహిళల భద్రత, సైబర్ క్రైం, ర్యాగింగ్ పై చేయు సూచనలు శ్రద్ధగా వినాలని విద్యార్థులను కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... డ్రగ్స్ ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రుల కల నేరవేర్చాలన్నారు. ఏఆర్ డిసిపి ప్రతాప్ మాట్లాడుతూ... సైబర్ మోసాలకు గురి కావద్దని అన్నారు. సైబర్ మోసాలు, ర్యాగింగ్ నిరోధానికి చేసే సూచనలను శ్రద్ధగా వినాలని తెలిపారు. కళాశాలలో ర్యాగింగ్ వల్ల విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు వివరిస్తూ డ్రగ్స్ మొదలగు వంటి వెల్లవద్దని అలాగే ర్యాగింగ్ చట్టాలు చాలా తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... సైబర్ మోసాలకు గురికావొద్దని సూచించారు. టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా మోసాలకు గురి అయినట్లయితే వెంటనే డయల్ 100 లేదా 1930 నెంబర్లకు ఫోన్ చేయాలని లేదా ఎస్ఓఎస్ ఆప్ ద్వారా ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు తెలిపారు.

# జీవో ఎంఎస్ నంబర్ 59ను సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :** జీవో ఎంఎస్ నెంబర్ 59ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసిఫాబాద్ తహసీల్దార్ రామ్మోహన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జీవో ఎంఎస్ 59 ప్రకారం గతంలో దరఖాస్తు చేసుకున్న వారు ప్రభుత్వ భూమిని క్రమబద్దీకరణ చేసుకోవడానికి డిమాండ్ నోటీసు ప్రకారం ఇప్పటికీ చాలానా కట్టని వారు 2 రోజుల్లో పూర్తిస్థాయిలో చెల్లింపులు చేసి అట్టి ప్రభుత్వ భూమిని క్రమబద్దీకరించుకోవాలని సూచించారు.

# జగిత్యాల ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంతో శిశువు మృతి

**జగిత్యాల, ప్రభాతవార్త :** ఓ వైపు తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రభుత్వాసుపత్రుల్లోనే పురుడు పోసుకోవాలని, అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. కానీ పలు ఆసుపత్రుల్లో మాత్రం వైద్యుల నిర్లక్ష్యంతో రోగులు ఏమైపోతారో తెలియని పరిస్థితి నెలకొంటుంది. తాజాగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతాశిశు కేంద్రంలో గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన శిశువు మరణించిన సంఘటనలో బాధిత కుటుంబ సభ్యులు చేసిన ధర్నాలో బిజెపి జగిత్యాల అసెంబ్లీ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి తదితరులతో కలిసి అట్టి ధర్నాలో పాల్గొన్న బిజెపి జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్‌మోహన్, ఈకార్య క్రమంలో యువమోర్చా సారంగాపూర్ అధ్యక్షులు దీటి వెంకటేష్, సామల సతీష్, మోహన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి తగున్యాయం చేసి, మాత శిశు కేంద్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంత నిర్లక్ష్యంతో ఎలా వ్యవహరిస్తారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగుల కుటుంబ సభ్యులతో పాటు బంధువులు కూడా ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. నిర్లక్ష్యం చేసిన వైద్యులపై చర్యలు తీసుకోవాలంటూ ప్రతిపక్ష పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఆడబిడ్డ వివాహాలకు సర్పంచ్ పెండ్లీ కానుకలు

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొంగోని అరుణ ఎల్లయ్య ల కుమార్తె సాహిత్య వివాహం సాయితో గురువారం దేశాయిపల్లి ఫంక్షన్ హాల్ లో జరుగగా దీనికి గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య, మాజీ సర్పంచ్ సత్యనారాయణ లు హాజరై పెండ్లీ కానుకగా సాహిత్య కు సర్పంచ్ 5016 లు నగదు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా మండలంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన పోడ ప్రతాప్ నర్సమ్మ కనుకయ్యల రమ్య వివాహం రెడ్డిపల్లి కి చెందిన రాజుతో అదే గ్రామంలో గురువారం జరుగగా సర్పంచ్ హాజరై పెండ్లీ కానుకగా 5016 లు నగదు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు చింతల రాజయ్య, సత్తిరెడ్డి, పైడిమల్ల శ్రీనివాస్, పోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్షపరులకు అన్నదానం నిర్వహించిన ఎన్నారై

**ఎలిగేడు, ప్రభాతవార్త :** జూలపల్లి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ధార బోయిన నర్సింగ యాద్ మామ అత్త మ్ములు కీర్తి శేషులు సామల శ్యామల లక్ష్మం రాజముల కొడుకు సామల ఆదిత్య యూఎస్ఏ వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం గురువారం అబ్బాలయంలో హను మాన్ దీక్ష పరులకు అన్నదానం నిర్వహించారు.

# ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి

## -మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ త్వరలో ఆదిలాబాద్ పట్టణంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఈనేపథ్యంలో గురువారం పట్టణంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ పర్యవేక్షించారు. నూతన మున్సిపల్ కార్యాలయ పనులు తుదిదశకు చేరుకున్న నేపథ్యంలో పనులను పరిశీలించి అధికారులకు విస్తృత సూచనలు చేశారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. పురపాలక కార్యాలయంలో ఆయా విభాగాలకు కేటాయించిన గదులను పరిశీలించారు. సిబ్బందిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతన కార్యాలయంలో అన్ని వసతులు, సౌకర్యాలు అందుబాటులో ఉండనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కమిషనర్ శైలజ, ఏఈ అరుణ్, డీఈ తిరుపతి, కౌన్సిలర్ మోబిన్, ఎస్సై నరేందర్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కుర్ర రమేశ్ దుర్మరణం

## -శోక సంద్రంలో కౌట గ్రామస్తులు

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని తెలంగాణ -మహారాష్ట్ర సరిహద్దు గల బ్రిడ్జిపైన బుధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బాజీరావు బాబా శిష్యుడు అయిన మండలంలోని కౌట గ్రామానికి చెందిన కుర్ర రమేశ్ ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణంలో లారీ ఢీ కొట్టడంతో లారీ వెనక టైర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మహారాష్ట్రంలోని పాంఢ్ర కోడ పోలీసులు స్థానికుల కథనం ప్రకారం... వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సరిహద్దు గల మహారాష్ట్రలోని ఒక గ్రామంలో శుభకార్యానికి హాజరై జైనథ్ మండలంలోని కౌట గ్రామానికి తిరుగు ప్రయణమయ్యారు. వెనుక నుంచి వస్తున్న లారీ ద్విచక్రవాహాన్ని ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. గురువారం ఉదయం మహారాష్ట్ర పోలీసులు పెనుగంఠ బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాద స్థలానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించారు. సంబంధిత లారీని, డ్రైవర్ జైనథ్ మండల పోలీసు స్టేషన్‌కి తరలించారు.



### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే...

కుర్ర రమేశ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న పొరుగు రాష్ట్రం అయిన పాంఢ్రకవుడ పోలీసు స్టేషన్ చేరుకొని కుటుంబ సభ్యులు జిట్టా రమేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులతో కేసు నమోదు చేయించారు. దీంతో పాటు శవ పంచనామా చేయించి పోస్టుమార్టం తర్వాత శవాన్ని జైనథ్ మండలంలోని కౌట గ్రామానికి ప్రయివేట్ వాహనం ద్వారా తరలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంగా ఉండాలని చెప్పారు. ఎమ్మెల్యే వెంట ఆదిలాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, జైనథ్ సహకార సంఘం వైస్ చైర్మన్ కోరెడ్డి ఆనంద్‌రావు, మాజీ సర్పంచ్ మాసం రాజు, మాజీ ఎంపీటీసీ గంగుల రుక్మన్న, బీఆర్ఎస్ నాయకులు కో రెడ్డి నర్సింగ్ ఉన్నారు.

# బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ నేతలకు లేదు..

## - డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

బీసీ సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం 2000కోట్లు ప్రవేశ పెట్టి అవమానపరిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఆరువేల కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టిందని, బీసీ సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ నేతలకు లేదని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయించారన్న అన్న పాయల్ శంకర్ వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు. బీసీల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, కేవలం బడ్జెట్‌లో రెండు వేల కోట్ల రూపాయలను కేటాయించడమే అందుకు నిదర్శమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి ఆరువేల కోట్ల రూపాయలను కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. కనీస అవగాహన లేకుండా బీజేపీ నేతలు విమర్శలు చేయడాన్ని తప్పు పట్టారు. ఈ సమావేశంలో ఎంపీపీ గంధ్రత్ రమేశ్, మాజీ ఎంపీపీ సేవ్వా లక్ష్మి జగదీష్, నాయకులు చంద్రయ్య, కుమ్రా రాజు, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.



# మార్పులు, చేర్పులపై బీఎల్ఏఓలు జాగ్రత్తలు పాటించాలి

## - తహసీల్దార్ రాఘవేంద్రరావు

జైనథ్, ప్రభాతవార్త:

మండలంలోని 42 గ్రామ పంచాయతీలలో పరిధిలోని ఆయా గ్రామాలలో గల పోలింగ్ కేంద్రాల పరిధిలో గల ఓటరు జాబితా మార్పులు, చేరుకులను బూత్ లెవల్ తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల తహసీల్దార్ రాఘవేంద్రరావు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన జైనథ్ మండల పరిషత్



కార్యాలయంలో ఆయా గ్రామాల బీఎల్ఏలు వివిధ రాజకీయ పార్టీ నాయకులకు ఓటర్ లిస్టు జాబితా మార్పులు, చేర్పులపై అవగాహన కల్పించారు. ఏమైనా అవకతవకలు ఉంటే ఫారం నింపి సరి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో జైనథ్ మండల ఉప తహసీల్దార్ రాథోడ్ రాజేశ్వరి, ఆర్ఐలు నితిన్‌కుమార్, విజయ్‌లతో పాటు ఆయా గ్రామాల వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మినీ మహానాడు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ప్రతి ఏడాదికోసారి నిర్వహించే మినీ మహానాడు గురువారం ఎస్‌కెడీఎం గార్డెన్‌లో నిర్వహించారు. ఈకార్య క్రమానికి పార్లమెంట్ యూత్ అధ్యక్షులు గాలిపెల్లి నాగన్న దాదాపుగా వందమంది వరకు ఈ మీటింగ్‌కు దగ్గరుండి తీసుకెళ్లారు. ఈకార్యక్రమానికి ముఖ్య నాయకులు జిల్లాపెల్లి ఆనంద్, కాసాని వీరేశం, స్టేట్ యూత్ అధ్యక్షుడు కోవకు జయరాం చందర్ పాల్గొన్నారు.



# చెట్లు నరికిన 8 మందిపై కేసు నమోదు

గంభీరావుపేట, ప్రభాతవార్త :

నిబంధనలకు విరుద్దంగా గంభీరావుపేట మండలం గోరంటాల అటవీ ప్రాంతంలో చెట్లు నరికిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు మండల ఫారెస్ట్ సెక్షన్ అధికారి అంజలి తెలిపారు. మండల పరిధిలోని రాజేశ్వరరావునగర్ కాలనీకి చెందిన ఎనిమిది మంది వ్యక్తులు గోరంటాల శివారులో దాదాపు రెండు ఎకరాలలో చెట్లు నరికినట్లు వివరించారు. ఇందుకు సంబంధించిన 8 మందిపై కోర్టు కేసు నమోదు చేయగా వారిని రిమాండ్ చేయవలసి ఉందని పేర్కొన్నారు. మునుముందు ఎవరైనా అటవీ భూముల్లో చెట్లు నరికినా అటవీ భూమి అన్యాక్రాంతానికి పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం బోథ్ శాసన సభ్యులు రాథోడ్ బాపురావు ఆదేశానుసారం తలమడుగు మండలంలోని అర్లి(కె), తలమడుగు, డోర్లి గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ 2లక్షల 45వేల చెక్కులను ఆయా గ్రామాలకు వెళ్లి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, జిల్లా నాయకులు కాటిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గోక జీవన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మగ్గిడి ప్రకాష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నిత్యడి గంగాధర్, స్థానిక సర్పంచులు కిష్టన్న, ఎంపీటీసీ చంటి ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, రామయ్య, గజానన్, ఆనంద్, శేఖర్, నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ సాధించిన అరుగుల శ్రీనివాస్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన అరుగుల శ్రీనివాస్‌కి కామన్ ఫిక్సిడ్ పాయింట్ థిరామ్స్ పర్యవేక్షణలో ఫర్ ఫోర్ వీక్లీ కంపెటేబుల్ సెర్స్ మ్యాప్స్ ఆప్ ఏ ఎస్ మెట్రిక్ స్పేస్ అనే అంశంపై అధ్యయనం చేసినందుకు గణితంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇటీవల డాక్టరేట్ ప్రదానం చేసింది. దీనికి తలమడుగు మండలానికి చెందిన వారు కావడం తలమడుగు ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత అభినందనలు వ్యక్తం చేశారు.

# వధూవరులను ఆశీర్వదించిన జడ్పీ చైర్మన్

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని నడ్డంగూడ గ్రామానికి చెందిన రాథోడ్ మీనాక్షి గణపతి కుమార్తె వివాహ వేడుక నడ్డంగూడ గ్రామంలో ఘనంగా జరిగింది. ఈవివాహ వేడుకకు ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలు ఉట్నూర్ మాజీ వైస్ ఎంపీపీ సలీముద్దీన్, జీవవైవిద్య మేనేజ్‌మెంట్ జిల్లా కమిటీ సభ్యులు, మర్సుకోల తిరుపతి, సామాజిక కార్యకర్త, ఉపాధ్యాయ సంఘ నాయకుడు రాథోడ్ అనిల్, బీఆర్ఎస్ యువ నాయకుడు జాదవ్ ప్రభాస్ పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని బీర్సయిపేట్ గ్రామ పంచాయతీ భవనంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు హాజరై ప్రారంభించారు. ఈసంద ర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం అందరూ సహకరించాలని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. టెస్టులతో పాటు కళ్లద్దాలు ఉచితంగా ఇస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆత్రం లచ్చు పటేల్, సర్పంచ్ అంకవ్వ, సార్‌మేడి జక్కు పటేల్, వీఓ లీడర్ లక్ష్మి బీఆర్ఎస్ నాయకులు సత్యం, డాక్టర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరం, నర్సరీని సందర్శించిన కలెక్టర్

**కేతేపల్లి, మే 11, ప్రభాతవార్త:**

కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. జిల్లాలో కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తున్నదని చక్కగా వినియోగించుకుంటున్నారని జిల్లా కలెక్టర్ అన్నారు. గత జనవరి 19 నుండి నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాల పట్ల ప్రజలకు అవగాహన ఉండడంవల్ల స్వచ్ఛందంగా శిబిరాలకు తరలివస్తు నేత్ర పరీక్షలు చేసుకుంటున్నారని అన్నారు. గురువారం కేతేపల్లి మండల ఇనుపాముల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని,నర్సరీని జిల్లా కలెక్టర్ అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలో అత్యంత సున్నితమైనది కళ్ళని, వయస్సు పైబడుతున్న చూపు మందగిస్తున్న వారు ఆలస్యం చేయక వెంటనే కంటి వెలుగు శిబిరాలలో ఉచితంగా నిర్వహిస్తున్న నేత్ర పరీక్షలు చేసుకొని సరైన కళ్ళజోడు వాడాలని అన్నారు. కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న తీరు, రికార్డులను, కంటి అద్దాలు, మందుల స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీడింగ్ అద్దాలు బఫర్ స్టాక్‌లో ఉంచుకోవాలని, కంటి పరీక్షలు మూడు మీటర్ల దూరం నుండి పరీక్షించి అవసరమైన వారికి రీడింగ్ అద్దాలు వెంటనే అందించాలని, ప్రిస్క్రిప్షన్ అద్దాలను ఆర్డర్ పెట్టి వచ్చిన వెంటనే ఆశా



కార్యకర్తల ద్వారా పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో నర్సరీని పరిశీలించి ఇంటింటికి ఆరు రకాల మొక్కల పంపిణీకి పెంచుతున్న పండ్లు, పూలమొక్కలను పరిశీలించారు. హోమ్‌స్టెడ్ ప్లాంటేషన్‌తో పాటు అవెన్యూ ప్లాంటేషన్‌కు అవసరమైన మొక్కలు కన్వర్షన్ చేసి మొక్కలు పెంచాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్ దీన్‌దయాళ్ ఎంపిఓ రమేష్, తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్, ఏపిఓ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి : ఎంపిపి

**కట్టంగూర్, మే 11 ప్రభాతవార్త**

ఈనెల 15వ తేదీ నుంచి 17వ తేదీవరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు జరిగే మండల స్థాయి సిఎం కప్ పోటీలను విజయవంతం చేయాలని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య సూచించారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీతతో కలిసి క్రీడల నిర్వహణపై సంబంధిత పిఈటిలు, ఇతర అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య మాట్లాడుతూ మండలంలోని అన్నిగ్రామాల్లోని 15 సంత్సరాల నుండి 36 సంవత్సరాల యువతీ, యువకులు ఈ ఆటల్లో పాల్గొన్నవచ్చునని, గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను వెలికితీసి, వారి ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని టీంల వివరాలను ఎంపిడిఓ కార్యాలయ టైపిస్టు వాణికి, పిడి



విజయ్‌కుమార్‌లకు అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీత, మండల వ్యవసాయాధికారి సంకోజు శ్రీనివాస్, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, పిడి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తహశీల్దార్

**డిండి, మే 11 ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల అవస్థలు..లారీల కోసం తప్పని తిప్పలు రోజుల తరబడి నిరీక్షణ..రైతులపై హమాలీల దౌర్జన్యం... చోద్యం చూస్తున్న అధికారులు అనే కథనంతో వార్త దినపత్రికలో ఈనెల 10న ప్రచురితమైన వార్తా కథనానికి జిల్లా అధికారులు స్పందించి వెంటనే రంగంలో దిగారు. ఈమేరకు మండల తహశీల్దార్ కుందేటి చంద్రశేఖర్ గురువారం ఉదయమే కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రైతులతో మాటా్లడారు. వ్యవసాయ మార్కెట్ వద్ద కొనుగోలు కేంద్రం సందర్శించి అక్కడ ఉన్నటువంటి సమస్యల పట్ల ఆరాతీస్తూ హమాలీలు రైతులపై ప్రవర్తించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపైన కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఎఇఓ పరమేశ్వరికి సూచించారు.కొనుగోలు కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా రైతులు తన దృష్టికి తీసుకురావాలని తహశీల్దార్ చంద్రశేఖర్ సూచించారు.



# యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం లెక్కింపు

**-స్వామివారి హుండీ ఆదాయం రూ.2,05,55,422**

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి హుండి లెక్కింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. శ్రీస్వామివారి 21 రోజుల హుండి ఆదాయం రూ.2,05,55,422(రెండు కోట్ల ఐదు లక్షల యాభై ఐదు వేల నాలుగు వందల ఇరవై రెండు రూపాయాలు) వచ్చిందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి పాత్రికేయులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... మిశ్రమ బంగారం 45 గ్రాములు, మిశ్రమ వెండి 3.100 కిలోగ్రాములు, వీదేశీ నగదైన అమెరికా 628 డాలర్లు, యూఏఈ 20 దిరామ్స్, ఆస్ట్రేలియా 100 డాలర్స్, కెనడా 20 డాలర్స్, నేపాల్ రూ.70, న్యూజిలాండ్ 40 డాలర్స్, సింగపూర్ 5 డాలర్స్, కువైట్ 1/6 దీనార్, బోట్స్వానా 20 పౌలా, మలేషియా 14 రింగిట్, సౌత్ అరేబియన్ 16, మల్దివెస్ 5, మాయన్ మరిక్యల్డ్ 1000, ఒమన్ 400, మౌరిటిస్ 200, సౌత్ ఆఫ్రికా 20, బుటన్ 10 వచ్చినట్లు వివరించారు. ఈ హుంబా లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన అదికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి మే 11 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. స్వామివారి కళ్యాణం అనంతరం గరుడ వాహనసేవ కార్య క్రమాన్ని కన్నుల పండువగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహా ణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు ్యలు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం వరం

**నకిరేకల్, మే 11, ప్రభాతవార్త:**

నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ మండలంలోని వల్లబాపురం గ్రామానికి చెందిన 13 మంది తీరుపారి శివయ్య, తీరుపారి వెంకన్న, మాధ లక్ష్మయ్య, కాడగోని లింగస్వామి, కాడింగు శంకర్, మేడిపల్లి జంగయ్య, తీరుపారి భద్రయ్య, మాధ యాదయ్య, కాడింగు యాదయ్య, నారగోని సైదులు, తీరుపారి నాగయ్య, మాధ ఐలమ్మ లబ్దిదారులకు రూ. 13,00,208 మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే సిఎం కేసిఆర్ మన తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం నిలిచింది. ఈకార్యక్రమంలో నకిరేకల్ జెడ్పిటిసి మాధ ధనలక్ష్మినగేష్‌గౌడ్ మరియు గ్రామశాఖ అధ్యక్షుడు భీమనబోయిన ప్రసాద్, ఉపాధ్యక్షులు నిమ్మల సైదులు నాయకులు పాల్గొన్నారు.

